RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :93 || హైదరాబాద్ || బుధవారం, మే 08, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# హోరెత్తుతున్న ప్రచారం

- రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలన్న లక్ష్యంతో దూకుడుగా ప్రచారం
- ఇక మిగిలింది ఐదు రోజులే కావడంతో తుదిదశకు ఎన్నికల ప్రచారం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు ఆదివారం నుంచి విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు
- జాతీయ స్థాయిలో 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి
- 10వ తేదీ వరకు రాహుల్‌గాంధీ, ప్రియాంకలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా సభలు, రోడ్ షోలు
- ప్రధాని మోడీ ఈనెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించి బహిరంగ సభ

హైదరాబాద్

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీల ప్రచారం జోరందుకుంది. ఇక మిగిలింది ఐదు రోజులే కావడంతో ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే జాతీయ పార్టీల ఢిల్లీ నేతలు తెలంగాణ గల్లీలకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలన్న లక్ష్యంతో దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్రంలో పర్యటించిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు ఆదివారం నుంచి విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు ఖరారు చేసుకున్నారు. ఈనేపథ్యంలో ఆయా పార్టీల కీలకనేతలందరూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. బిజెపి తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యకుడు జెపి నడ్డా, కాంగ్రెస్ తరపున రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు .

## రైతు భరోసా నిధుల విడుదలపై ఈసీ ఆంక్షలు!

- రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియకు బ్రేక్
- రైతు భరోసా విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లేనన్న ఈసీ
- ఐదుఎకరాలు పైబడిన వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల
- రైతులందరికీ రైతుభరోసా నిధులు విడుదల చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.




హైదరాబాద్

రైతు భరోసా నిధులపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. తెలంగాణలో ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నిధుల విడుదలపై ఈసీ ఆంక్షలు విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు ఈసీ పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు భరోసా నిధుల విడుదలపై ఎన్నికల



## అధికారం కోసం మోదీ అండ్ కో ఎంతకైనా

- ఎలాగైన అధికారం అందుకోవాలని ప్రధాని మోదీ, బీజేపీ ప్రయత్నం
- దేశంలో ప్రతిచోట నిరుద్యోగం తాండవిస్తుంది
- మహిళలు దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారు
- దళితులు, తెగల వారు, వెనకబడిన వర్గాలు, మైనార్టీలు తీవ్రంగా అంతరాలను ఎదుర్కొంటున్నారు
- కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ

## తెలంగాణలో మరో విడత ప్రచారం

- తొలి ప్రధానిగా రికార్డు సృష్టించబోతున్న మోదీ!
- హైదరాబాద్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్న మోదీ
- ఉదయం 8 గంటలకు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్నికల సమరం పీక్ స్టేజ్‌కు చేరుకుంటోంది. ఎన్నికల ప్రచారానికి మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రధాన పార్టీల నేతలంతా సుడిగాలి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తెలంగాణ, ఏపీలో ప్రచార హెూరెత్తించబోతున్నారు. దానిలో భాగంగా.. ఇవాళ రాత్రికి హైదరాబాద్‌కు రానున్నారు ప్రధాని మోదీ. రాత్రి 8 గంటల 10నిమిషాలకు హైదరాబాద్ చేరుకోనున్న మోదీ.. రాజ్‌భవన్ బస చేస్తారు. తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఉదయం తొమ్మిదన్నర గంటలకు వేములవాడ చేరుకుని రాజరాజేశ్వరస్వామిని

## అరెస్ట్ పేరుతో కేసీఆర్ సరికొత్త డ్రామా



- బండి సంజయ్ ఆగ్రహం
- అవినీతిని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో సహించదన్న బండి సంజయ్
- కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడిందని... ఇక్కడి డబ్బుతో వారు విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారని ఆరోపణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణేనికి బొమ్మ బొరుసు లాంటివని ఎద్దేవా

కరీంనగర్

మోదీ తనను అరెస్ట్ చేయాలని చూస్తున్నారని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని కరీంనగర్ ఎంపీ, బీజేపీ నేత బండి సంజయ్ మండిపడ్డారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అవినీతిని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో సహించద న్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడిందని... ఇక్కడి డబ్బుతో వారు విదేశాల్లో పెట్టుబడులు



## 'ఇండియా' కూటమికి ముహూర్తం ఫిక్స్

- ఇండియా కూటమి ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్ అయ్యింది
- సరిహద్దుల్లో కాంగ్రెస్ 'బీ' టీమ్ యాక్టివ్‌గా మారింది
- ఉగ్రవాద దాడులకు పాల్పడిన పాకిస్థాన్‌కు కాంగ్రెస్ క్లీన్ చిట్ ఇస్తోంది
- 26/11 ముంబై దాడుల వెనుక పాకిస్తాన్ ఉన్న విషయం కాదా?
- కాంగ్రెస్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కథ దాదాపు కంచికి చేరింది.
- ప్రధాని నరేంద్ర మోదీ

## నేను సహచరుడిని..



- చంద్రబాబును 'గురువు' అంటూ ప్రశ్నిస్తే...
- తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి
- చంద్రబాబు గురువు, రేవంత్ శిష్యుడు అనే అభిప్రాయంతో ప్రశ్న వేసిన జర్నలిస్ట్
- శిష్యుడు ఎవరు... గురువు ఎవరు... తాను సహచరుడినని వ్యాఖ్య
- ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్‌గా గెలిచి టీడీపీలోకి వెళ్లానన్న రేవంత్ రెడ్డి

# సంపాదకీయం

## సామాజిక బాధ్యత మరిచిన 'ఐపిఎల్

గుట్కా ఉత్పత్తులను ప్రచారం చేయడం భారత దేశంలో చట్టరీత్యా నేరం. దీంతో విమల్, కమలాపసంద్ లాంటి కంపెనీలు పాన్ మసాలా, ఇలైచీ ముసుగులో మార్కెట్లోకి వచ్చి ప్రమోషన్ చేసుకుంటున్నాయి. నీళ్లు, సోడా ముసుగులో మద్యం కంపెనీలు తమ ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నాయి. ఐపిఎల్ మ్యాచ్‌ల మధ్యలో ఇలాంటి ప్రకటనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. హీరో, హీరోయిన్లుగా చెప్పుకునే నటులు, స్పోర్ట్ స్టార్స్‌గా కీర్తించబడే క్రీడా కారులు తమ సామాజిక బాధ్యతను మరిచి కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా జూదం, సరోగేట్ అడ్వర్టయిజింగ్‌లో పాలు పంచుకుంటున్నారు. ఇస్ ఖేల్ మే ఆదత్ లగ్నా యా ఆర్థిక్ జోఖ్యం సంభవ్ హై.. జిమ్మేదారిసే ఖేలే (ఈ ఆట వ్యసనంగా మారవచ్చు లేదా ఆర్థిక ప్రమా దం కూడా సంభవించవచ్చు. జాగ్రత్తగా ఆడండి..) 'జియో సినిమా' లో ఐపిఎల్ మ్యాచ్ చూస్తున్న వారెవరికైనా కనిపించే ప్రముఖ ఫాంటసీ స్పోర్ట్ ప్లాట్ ఫామ్ డ్రీమ్ 11 ప్రకటన ఆఖరిలో చిన్న అక్షరాల్లో చూపించే హెచ్చరిక ఇది. మైసర్కిల్ 11, పోకర్ బాజీ ప్రకటనల్లో కూడా దాదాపు ఇదే హెచ్చరిక కనిపిస్తుంది. టివి, ఇతర డిజిటల్ ప్లాట్ ఫామ్‌లలో ఐపిఎల్ మ్యాచ్‌లు వీక్షిస్తున్న వారికీ దాదాపు ఇలాంటి ప్రకటనలే దర్శనమిస్తాయి. ఓ వైపు జూదంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి యువత ఆత్మహత్యలు చేసుకుంటుండడం.. గుట్కా లాంటివి తిని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వేళ.. ఐపిఎల్ లో ఇలాంటి ప్రకటనలకు చోటు కల్పిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. భారత దేశంలో కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్(రెగ్యులేషన్) చట్టం ద్వారా ఆల్కహాల్, సిగరెట్లు, ఇతర పొగాకు ఆధారిత ఉత్పత్తుల ప్రకటనలపై నిషేధం విధించారు. దీంతో చట్టాలకు చిక్కకుండా, సరోగేట్ అడ్వర్టయిజింగ్ ద్వారా ఆ కంపెనీలు తమ ఉత్పత్తులకు ప్రచారం నిర్వహిస్తున్నాయి. గుట్కా ఉత్పత్తులను ప్రచారం చేయడం భారత దేశంలో చట్టరీత్యా నేరం. దీంతో విమల్, కమలాపసంద్ లాంటి కంపెనీలు పాన్ మసాలా, ఇలైచీ ముసుగులో మార్కెట్లోకి వచ్చి ప్రమోషన్ చేసుకుంటున్నాయి. నీళ్లు, సోడా ముసుగులో మద్యం కంపెనీలు తమ ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నాయి. ఐపిఎల్ మ్యాచ్‌ల మధ్యలో ఇలాంటి ప్రకటనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. హీరో, హీరోయిన్లుగా చెప్పుకునే నటులు, స్పోర్ట్ స్టార్స్‌గా కీర్తించబడే క్రీడాకారులు తమ సామాజిక బాధ్యతను మరిచి కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా జూదం, సరోగేట్ అడ్వర్టయిజింగ్‌లో పాలు పంచుకుంటున్నారు. సమాజానికి మేలు చేసే బదులు పరోక్షంగా కీడుకు కారణమవుతున్నారు. అయితే పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు, పాన్ మసాలా ప్రకటనల్లో నటించవద్దని నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ టొబాకో ఎరాడికేషన్ (ఎన్‌ఒటిఇ) కోరడంతో కొందరు ప్రముఖులు గతంలో ఇలాంటి యాడ్స్ నుంచి తప్పుకున్నారు. డ్రీమ్ 11, మై సర్కిల్ 11 పేరు ఏదైతేనేం.. అన్నీ ఊరించి ఊబిలోకి దింపే యాప్‌లే. ఈ ప్లాట్ ఫామ్‌లకు పెద్ద పెద్ద క్రీడాకారులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం మొదలు ఇది వ్యసనంగా మారే వరకు అన్ని కంపెనీలదీ ఒకే దారి. ముందుగా ఉచితంగా ఆడే అవకాశం కల్పించి, ఆ తర్వాత డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఆపై ప్రతి ఆటకు కనీస మొత్తం చెల్లించిన తర్వాతే అందులో భాగమయ్యేందుకు ఆస్కారమిస్తాయి. క్రికెట్ లేదా మరే క్రీడపైనైనా తనకు ఉన్న కొద్దిపాటి పరిజ్ఞానంతోనే డబ్బులు సంపాదించుకోవచ్చనే ఆశతో ఎంతో మంది దీనికి అలవాటు పడిపోతున్నారు. ఆ తర్వాత అంచనాల లెక్క తప్పి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. కానీ నిర్వాహకులకు మాత్రం అందిన కాడికి దండుకుంటున్నారు. ఎవరు గెలిచినా, ఓడినా వారికి మాత్రం ఆదాయం సమకూరుతున్నది. ఈ ఫాంటసీ లీగ్ లు పక్కా జూదం అంటూ నష్టపోయినవారు గతంలో కోర్టుకెక్కారు. అయితే 'ఇందులో ఆడాలంటే తెలివితేటలు, ఆటలపై పరిజ్ఞానం కూడా అవసరం కాబట్టి పూర్తి జూదంగా పరిగణించలేం' అంటూ కోర్టు డ్రీమ్ 11కు అనుకూలం గా తీర్పు ఇచ్చింది. అయితే చట్టంలోని కొన్ని లోపాలను తమకు అనుకూలంగా మార్చుకొని కొన్ని సంస్థలు తమ వ్యవహారాలు నడిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు పూర్తిగా మోసపూరితమని, పందెం కాసినప్పుడు తొలుత లాభాలు ఇచ్చేలా అల్గారిథమ్ రూపొందిస్తారని.. ఆ తర్వాత నష్టాలు వచ్చేలా చేస్తారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు అలవాటు పడి చాలా మంది తమ ఆస్తులను పోగొట్టుకొని రోడ్డుపై పడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అన్నీ కోల్పోయిన వారు కొన్ని సార్లు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరికొన్ని సార్లు ఇది హత్యలకు సైతం దారితీస్తోంది. చాలా మంది నేరాల బాట పడుతున్న ఘటనలు సైతం వెలుగు చూస్తున్నాయి. బెట్టింగ్‌కు అలవాటుపడి సంగారెడ్డి జిల్లాలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత కాలం క్రితం కెపిహెచ్‌బి పోలీసులు ఓ దొంగను అరెస్టు చేయగా.. చోరీలు ఎందుకు చేస్తున్నావని అడిగితే.. బెట్టింగ్ కోసం చేస్తున్నట్లు చెప్పాడు. కాగా, సామాజిక దుష్పరిణామాలకు కారణమవుతున్న బెట్టింగ్, గుట్కా లాంటి కంపెనీలను ప్రోత్సహించకుండా 'ఐపిఎల్' నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

.ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా



పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు. 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాథ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హెూమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షరతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం,

భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 – నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు. అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఆపన్నులకు అండగా... రెడ్ క్రాస్ సంస్థ




రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు వెనక ఒక మానవతా మూర్తి స్ఫూర్తి ఉంది. స్విస్ పౌరుడు జీన్ హెన్రీ డునాంట్ 1859 లో ఒక వ్యాపార పర్యటనలో, ఆధునిక ఇటలీలో సోల్ఫెరినో యుద్ధం పరిస్థితులకు డునాంట్ సాక్షిగా నిలిచాడు. ఆ యుద్ధంలో 40వేల మంది మరణించారు, అధిక సంఖ్యాకులు గాయపడ్డారు. గాయపడిన వారికి సాయం అందకుండా, రక్షణ లేకుండా పోయిన హృదయ విదారక దృశ్యాలు కళ్ళారా చూశాడు. తన జ్ఞాపకాలు, అనుభవాలను ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో పుస్తకంలో రికార్డ్ చేశాడు. ఆ సంఘటన 1863 లో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్సి) ఏర్పాటుకు ప్రేరణనిచ్చింది. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవా సంస్థలన్నింటిలో అతి పెద్దది. అది మానవతా ఉద్యమంగా రూపు దిద్దుకుంది. అలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో బాధ పడుతున్న, పేదలను ఆదుకోవాలనే ఉద్దేశం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవానికి ప్రేరణగా నిలుస్తున్నది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ మే 08, 1863లో జన్మించారు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజున ఈ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కూడా. హెన్రీ డునాంట్,1859 జూన్ 24న వ్యాపారం పని మీద లావర్డి నగరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన వేలాది స్త్రీ పురుషులు ప్రథమ చికిత్స లేక మరణించడం చూశాక, హృదయ విదారకమైన దృశ్యం అయన మనస్సులో చెరగని ముద్ర వేసింది. తన స్వంత పని మరచిపోయి ఆపదలోనున్న వారందరికీ సహాయం చేశాడు. యుద్ధం ముగిసాక ఆయన ప్రజలందరికీ ... "యుద్ధాలలో గాయపడిన వారందరికి, తక్కిన వారందరూ సహాయం చేయాలి. ఇది మానవ ధర్మం." అని విజ్ఞప్తి చేశాడు. ఆయన విజ్ఞప్తి ప్రజలందరినీ ఆకట్టుకుంది. 1864లో జెనీవాలో అంతర్జాతీయ సమావేశం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థాపనకు 14 దేశాలు తమ అంగీకారాన్ని తెలిపాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత 14 వ అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ కమిషన్ శాంతికి ప్రధాన సహకారిగా రెడ్‌క్రాస్‌ను ప్రవేశ పెట్టింది. టోక్యోలో 1934లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ట్రూస్ సూత్రాలను ఆమోదించారు. అనంతరం రెడ్ క్రాస్ ను వివిధ ప్రాంతాలలో కూడా వర్తింప జేశారు. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే రెడ్‌క్రాస్ సొసైటీ. తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవ చేయడానికి మాత్రమే ఇది పరిమితమై ఉండేది. ఇంచుమించు ప్రపంచంలోని అన్ని దేశాలలోను రెడ్ క్రాస్ శాఖలు, యుద్ధ సమయాలలో, శాంతి కాలం లోను నిర్విరామంగా పనిచేస్తునే ఉంటాయి. జాతి, కుల, మత విచక్షణా భేదం లేకుండా నిస్సహాయులకు ఇది సేవ చేస్తుంది. శాంతి కాలంలో రెడ్ క్రాస్ కార్య కలాపాలు...ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరగకుండా చూడడం, త్రాగే నీటిని పరిశుభ్రంగా ఉంచటం, నర్సులకు శిక్షణ నివ్వడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నడపటానికి మంత్రసానులకు శిక్షణ, వైద్య శాలలను స్థాపించడం, రక్త నిధులు సేకరించడం, మొదలైన పనులు చేస్తుంటుంది. 1965 వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, మానవత, నిష్పాక్షికత, సమ తౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ, ఐక్యత, విశ్వజనీయత...ఏడు ప్రాథమిక సూత్రాలు ఆమోదింపబడినవి. ఈ సూత్రాలను ఉద్యమం మొత్తంలో అమలు పరచాలని తీర్మానించ బడింది. 1986 లో జరిగిన సదస్సులోనూ మార్పులు చేర్పులు జరిగాయి. 1876 నుండి 1878 వరకూ జరిగిన రష్యా – టర్కీ యుద్ధ సమయంలో ఉస్మానియా సామ్రాజ్యం రెడ్ క్రాస్ కు బదులుగా రెడ్ క్రెసెంట్ ఉపయోగించింది. క్రాస్ గుర్తు క్రైస్తవ మతానికి చెందినదని, దీని ఉపయోగం వలన తమ సైనికుల నైతిక బలం దెబ్బతింటుందని టర్కీ ప్రతిపాదించింది. రష్యా ఈ విషయంలో సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించింది. 1929 జెనీవాలో జరిగిన సదస్సులో 19వ అధికరణ ప్రకారం ఆమోదం పొంది, స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ను తారుమారు చేసి తెల్లని బ్యాగ్‌డ్రాప్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచారు. అనేక దేశాలలో రానురాను దీని ఉపయోగం సాధారణ మయినది. రెడ్ క్రాస్ ప్రైవేట్ సంస్థ కింద 1863 లో స్థాపించిన, అలాగే 1919 లో స్థాపింపబడిన, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ ( ICRC ), అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సంఘాల సమాఖ్య (%×ఖీ=జ%), స్విట్జర్లాండ్ లోని జెనీవా నగరంలో ప్రధాన కేంద్రంగా అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. హెన్రీ డ్యూనాండ్‌కు 1901లో తొలి నోబెల్ శాంతి బహుమతి లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ 1917, 44, 63 సంవత్సరాలలో మూడు సార్లు నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ ఉద్యమం ఒక అంతర్జాతీయ మానవతావాద ఉద్యమం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవాసంస్థ లన్నింటిలో రెడ్ క్రాస్ సొసైటీ అతి పెద్దది. ఈ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 9.7 కోట్ల మంది సభ్యులు (కార్యకర్తలు) ఉన్నారు. మానవతా వాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తూ వుంటారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, వయో భేదాలు లేకుండా సత్సంకల్పంతో పనిచేస్తూ వుంటారు. అత్యవసర పరిస్థితుల నుండి వారి ప్రాణాలను రక్షించడానికి రెడ్ క్రాస్ సంస్థలు ఎంతో కృషి చేస్తాయి. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో నేడు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ 1920 లో స్థాపించబడి, ఢిల్లీ ప్రధానకేంద్రంగా విశేష సేవలు అందిస్తూ, ప్రజాదరణ పొందుతున్నది. ఇండియన్ రెడ్‌క్రాస్ దేశ వ్యాప్తంగా 700 కి పైగా శాఖల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న స్వచ్ఛంద మానవతా సంస్థ.

# దురలవాట్లే మృత్యుపాశాలు

ప్రపంచ దేశాలను వణికిస్తున్న రోగాలలో క్యాన్సర్ ఒకటి. ఒకప్పుడు దీనినే రాచపుండు అనేవారు. రాజులకు మాత్రమే వచ్చే రోగమనీ, పేదల జోలికి ఇది రాదనీ భావించేవారు. కానీ, ఇప్పుడీ మహమ్మారికి రాజు పేద అనే తేడా లేదు. ఎవరినైనా, ఎప్పుడైనా ఆవహించి ఇట్టే మృత్యుపాశం విసిరి, ప్రాణాలను కబళించే ఈ వ్యాధికి పూర్తిగా అడ్డుకట్ట వేయడంలో వైద్యరంగం ఇప్పటికీ అనుకున్న స్థాయిలో పురోగతి సాధించలేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల మన దేశాన్ని వక్షోజ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ పట్టిపీడిస్తున్నాయి. ఎప్పుడు ఎలా విరుచుకుపడుతుందో తెలియని క్యాన్సర్ మహమ్మారి సోకిందని తెలుసుకునేలోగానే ప్రాణాలు గాలిలో కలసిపోతున్న కేసులే ఎక్కువ. మొదటి రెండు రకాల క్యాన్సర్ లోనూ ఈ రకమైన లక్షణాలు ఎక్కువ కాగా మూడోదైన నోటి క్యాన్సర్.. ప్రధానంగా దురలవాట్ల కారణంగా ప్రబలుతోంది. పొగాకు, ధూమపానం, గుట్కా, జర్దా వంటివి నోటి క్యాన్సర్‌కు కారణమై ఉసురు తీస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నోటి క్యాన్సర్ కారణంగా సంభవిస్తున్న మరణాల్లో మూడింట రెండు వంతులు భారత దేశంలోనే ఉన్నాయని టాటా మెమోరియల్ సెంటర్ జరిపిన తాజా అధ్యయనంలో తేలడం కలవరం కలిగించేదే. 2019–2022 మధ్యకాలంలో క్యాన్సర్ చికిత్స తీసుకున్న 100 మందిపై జరిపిన అధ్యయనంలో 91 శాతం మరణాలు లేదా నయం చేయలేని క్యాన్సర్లు 41 ఏళ్ల లోపు వయసువారిలోనే సంభవించినట్లు వెల్లడైంది. నోటి క్యాన్సర్ల కారణంగా మన దేశంలో ఉత్పాదకత నష్టం 2022లో 560 కోట్ల డాలర్ల పైమాటేనని ఈ అధ్యయనం ద్వారా వెలుగుచూసిన మరో విషయాన్ని అలా ఉంచితే, ఈ ప్రాణాంతక వ్యాధిని అరికట్టాల్సిన ఆవశ్యకతను ఈ అధ్యయనం నొక్కి చెబుతోందన్న విషయాన్ని గ్రహించాలి

.ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో క్యాన్సర్ వ్యాప్తి అంతగా లేనప్పటికీ తక్కువగా ఉందని మాత్రం చెప్పలేం. ఎందుకంటే 2020 నుంచి భారతదేశంలోనూ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. 2021లో 14 లక్షల క్యాన్సర్ రోగులు ఉండగా, ఆ మరుసటి సంవత్సరానికే ఈ గణాంకాల్లో 60 వేల కేసుల పెరుగుదల కనిపించింది. 2025 నాటికి ఈ సంఖ్య 15.70 లక్షలకు చేరుకుంటుందని ఓ అంచనా. మన దేశంలో దక్షిణాదివారికంటే, ఉత్తర భారతంలో పొగాకు, జర్దా, గుట్కా నమిలే అలవాటు ప్రబలంగా ఉంది. మొదట కాలక్షేపానికి అన్నట్లుగా వీటికి అలవాటు పడేవారు, ఆ తర్వాత వదలించుకోవాలన్నా వీలుకాని పరిస్థితికి చేరుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో నోటి క్యాన్సర్‌కు గురైనవారిలో రోగ నిర్ధారణ జరిగే సరికే పరిస్థితి చేయి దాటిపోతోంది. నిపుణులైన డాక్టర్ల కొరత, క్యాన్సర్‌ను గుర్తించే అధునాతన పరికరాల లేమి వంటివాటితో పాటు పేదరికం, నిరక్షరాస్యత కారణంగా రోగాన్ని తేలికగా తీసుకునే గ్రామీణుల అమాయకత్వం కూడా వారి ప్రాణాల మీదకు తెస్తోంది. పొగాకును నమలడం వల్లనే 80 నుంచి 90 శాతం మంది రోగాన్ని కొనితెచ్చుకుంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారకాల్లో ఒకటైన గుట్కాను మన దేశంలో నిషేధించినా, పటుతరమైన నిఘా లేమి కారణంగా దొడ్డిదారిన మార్కెట్లో దొరుకుతూనే ఉంది. ఏదైనా అలవాటు కానంతవరకే. అలవాటయ్యాక మానుకోవడం అంత సులువు కాదు. పొగాకు నమలడం, ధూమపానం వంటి దురలవాట్లు మొదలయ్యాయంటే వదిలించుకోవడం కష్టం. అనగ అనగ రాగం.. తినగ తినగ రోగం అని పెద్దలు ఊరకే అనలేదు. పొగాకు నమలడం నోటి క్యాన్సర్‌కే కాకుండా మెడ, తల క్యాన్సర్లకు కూడా కారణమవుతోందన్న వైద్యుల హెచ్చరికలు చెవికి ఎక్కించుకునేవారు కరవవుతున్నారు.

దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ప్రభుత్వాలు క్యాన్సర్ నిరోధానికి చేస్తున్న ప్రచారం కొంతవరకూ సత్ఫలితాలను ఇస్తున్నా, నగరాలు, కొండొకచో పట్టణాలకు మాత్రమే పరిమితమైన అధునాతన వైద్య సేవలు ఇప్పటికీ గ్రామాల దరిదాపులకు కూడా చేరుకోవట్లేదు. దీంతో పాటు పట్టణ ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ కేంద్రాల కొరత రోగుల పాలిట శాపంగా మారింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు దురలవాట్లకు లోనైనవారిని నోటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడంవల్ల మొగ్గ దశలోనే ఈ వ్యాధిని అరికట్టే అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి వైద్య సేవలు అందిస్తూ, సలహాలు, సూచనలు ఇచ్చే ఆరోగ్య కార్యకర్తలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించవలసి ఉంటుంది.

## క్యారక్టర్ యాక్టర్ జయప్రకాష్ రెడ్డి

జయప్రకాశ్ రెడ్డి తెలుగు నటుడు. రాయలసీమ యాసలో ఆయన చెప్పే సంభాషణలు ప్రసిద్ధి. ఆయన ఎక్కువగా ప్రతినాయక, హాస్య పాత్రలను పోషించారు. 1946 మే 8 న కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ మండలంలోని శిరువెళ్ళ గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తండ్రి సాంబిరెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసే వారు. నెల్లూరు లోని పత్తేకాన్ పేటలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు చదివారు. తర్వాత నెల్లూరులోని రంగనాయకుల పేట లోని ఉన్నత పాఠశాలలో చేరారు. పదో తరగతిలో ఉండగా తండ్రికి అనంతపురం బదిలీ అయ్యింది. అక్కడ సాయిబాబా నేషనల్ హయ్యర్ సెకండరీ స్కూల్లో ఎస్ఎస్ఎల్‌సీలో చేరారు. చిన్నప్పటి నుంచే నాటకాలంటే ఆసక్తి ఉండేది. తండ్రి కూడా నటుడే అయినందున, ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా అందుకు అడ్డు చెప్పేవారు కాదు. తండ్రీ కొడుకులు కలిసి కూడా నాటకాల్లో నటించారు. చదువులోనూ ముందుండే వారు. డిగ్రీ తర్వాత ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకుని గణితం ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరారు. అనంతపురం లోని పాఠశాలలో చదివేటపుడు అక్కడి టీచర్లందరూ ఆచార్యులే. గుండాచారి అని సైన్స్ టీచర్ కల్చరల్ యాక్టివిటీస్‌కి హెడ్‌గా పని చేసేవారు. కళలపై ఆయనకున్న అభిమానం ఆయన పై చాలా పని చేసింది. ఒకరోజు ఆయన, స్నేహితుడు 'దుర్యోధన గర్వ భంగం' అనే నాటికలో పద్యాలు, డైలాగులు బట్టీ కొట్టేసి ఆయన దగ్గరకెళ్లి టపటపా అప్ప చెప్పారు. ఎక్కడ తేడా వచ్చిందో తెలీదు. ఆయన చాలా కోపంగా 'మళ్లీ నాటకాల పేరెత్తితే తన్నేస్తాను వెధవల్లారా అంటూ అరిచారు. ఆయన స్నేహితుడు లైట్‌గా తీసుకున్నాడు గానీ.. జయప్రకాష్ మాత్రం చాలా బాధ పడ్డారు. మూడు రోజులు బెంగ పెట్టుకున్నారు. ఆ బాధ, కసి కారణంగానే నటనను వృత్తిగా స్వీకరించాలని ధృఢ నిర్ణయం తీసుకున్నారు. ఒకసారి జయ ప్రకాష్ రెడ్డి నల్గొండలో గప్ చుప్ అనే నాటకాన్ని ప్రదర్శిస్తుండగా దాసరి నారాయణరావుకు ఆయన నటన నచ్చి, నిర్మాత రామానాయుడుకు పరిచయం చేశారు. అలా ఆయన 1988లో విడుదలైన "బ్రహ్మపుత్రుడు" చిత్రంతో తెలుగు సినీరంగానికి పరిచయ మయ్యారు. అయితే 1997 లో విడుదలైన "ప్రేమించుకుందాం రా" చిత్రం ప్రతి నాయకునిగా మంచి పేరు తీసుకుని వచ్చింది. తరువాత బాలకృష్ణ కథా నాయకుడిగా వచ్చిన సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు లాంటి విజయవంతమైన సినిమాల్లో కూడా ఇలాంటి పాత్రతోనే ప్రేక్షకులను మెప్పించారు.

## మానవత్వం చాటి పసి ప్రాణం కాపాడిన యువకునికి సన్మానం



జన్నారం,మే 7(వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో సోమవారం రోజున సాయంత్రం ధర్మారం రోడ్డు పక్కన గల కల్వర్టు వద్ద చెత్త కుప్ప లో అప్పుడే పుట్టిన పసి పాప అరుపులు అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ గమనించి 100 నెంబర్ కు సమాచారం అందించి పావ ప్రాణాలు కాపాడినందుకుగాను జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్,బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్ ప్రవీణ్ కు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వొజ్జల లచ్చన్న,జాజాల శ్రీకాంత్,మైనారిటీ నాయకులు ఇమ్రాన్,కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అఖిలపక్షం



అలంపూర్ మే 6 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పెద్ద వాగు పై నిర్మించిన వంతెనను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అయిజ పులికల్ రహదారిని మరమ్మతు చేయాలని సోమవారం అయిజ కు చెందిన అఖిలపక్ష కమిటీ నాయకులు గద్వాలలోని కలెక్టరేట్ కార్యాలయం లో కార్యాలయ ఏవో భద్రప్పకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తండాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంజెఆర్



ఊరుకొండ న్యూస్ మే 7 వుదయం ప్రతినిధి డీకే అరుణ గెలుపు పాలమూరు మలుపు అభివృద్ధి పెద్దపీట ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని బురగువోని కుంట తండ, రాగూర్ తండ, మటం తండ, అమ్మాపల్లి తండలలో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ మేడం గారి గెలుపు కోసం నాలుగు తండాలలో ఇంటింటి ప్రచారంలో మరియు ఉపాధి కూలీలల దగ్గర బిజెపి చేసిన పనులు వివరిస్తూ బిజెపికి ఓటు వేసి అరుణమ్మ గారిని గెలిపించాలని రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (%వీజీ=%) ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీజేవైఎం నాయకులు మండల యువ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగుపడి వ్యక్తి మృతిలి



కుకునూర్ పల్లి 07%ఝఎ%(వుదయం ప్రతినిధి):పిడుగుపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్ధిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది.

రి కుకునూర్ పల్లి ఎస్ ఐ పి.శ్రీనివాస్ కథనం మేరకు కుకునూర్ పల్లి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేశం(33) వ్యవసాయం చేసుకుంటు జీవనం కోనసాగిస్తున్నాడు.

మంగళవారం ఉదయం బర్రెలకు పాల పీతకడం కోసం బావి దగ్గరకి వేళ్లగా అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కురిసిన వాన రావడం

తో బావి వద్ద ఉన్న చెట్టుకిందకు వెళ్లి నిల్చున్నడు ప్రమాదవశాత్తు పిడుగు పడడంతో కుమ్మరి మల్లేశం అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కుమ్మరి మల్లేశం మృతితో కుకునూర్ పల్లి గ్రామంలో విషదచాయలు అలుముకున్నాయి

# తండ్రి ,బిడ్డ ఆత్మహత్యాయత్నం తండ్రి మృతి బిడ్డ మృత్యువు తోపోరాటం:





నడి కూడ .మే 7 (వుదయం ప్రతినిధి ) ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థిని పురుగుల మందు తాగి ఆసుపత్రి పాలవగా భరించలేని తండ్రి కూడా ఆత్మహత్యాయత్నం

చేయడంతో మృతి చెందాడు ఈ విషాద సంఘటన నడి కూడమండలం రామకృష్ణాపురంలో జరిగింది .దామెర ఎస్సైఅశోక్ ,కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాజ కుమారస్వామి( 47 )వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు ఆయనకు భార్య రమాదేవి ఇద్దరు కూతుర్లు ఉన్నారు పెద్ద కూతురు పెళ్లి చేశాడు రెండవ కూతురు శ్రీవిద్య గత ఏడాది హనుమకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివి కొన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయింది.

ఇటీవల సప్లమెంటరీ పరీక్షలు రాసిన పాస్ కాలేదు. దీంతో తండ్రి కూతుర్ని మందలించాడు అసలే పరీక్షల్లో పాస్ కాకపోవడం తండ్రి కోపం చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై శ్రీవిద్య ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది ఆమెను వెంటనే పరకాల ఆసుపత్రికి తరలించారు అయితే తన వల్లే కూతురు ఆత్మహత్యకు యత్నించిందని భావించిన కుమారస్వామి పరకాల లో ఫెర్టిలైజర్ షాపులో పురుగుల మందు తీసుకొని సమ్మక్క సారలమ్మ గద్దల వైపు పోయి మందు తాగి మరణించాడు.క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల తండ్రీ కూతురు ప్రాణాల మీదికి తెచ్చుకోవడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఒక్కసారిగా విషాదంలోమునిగారు ఇంటిముందు భర్త మృతదేహం,ఆసుపత్రిలో కొనఊపిరితో ఉన్న కూతుర్ని తలుచుకొని గుండెల విసేలా ఏడుస్తున్న భార్య రమాదేవిని ఆపడం ఎవరి తరం కాలేదు మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# పార్లమెంటులో ప్రశ్నించే అభ్యర్థిని గెలిపిస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.

### ఎక్కడ కూలీలు హమాలీ కార్మికులు ఉంటే అక్కడే విస్తృతంగా ప్రచారం.

### ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.

ఖానాపురం మే 7 వుదయం ప్రతినిధి.పార్లమెంటులో ప్రజల సమస్యలపై గ్రామాల అభివృద్ధి పనులపై ప్రశ్నించే గొంతుకను గెలిపిస్తేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద మార్కెట్ యార్డులో ఎఫ్ సి ఐ గోదాములలో పనులు చేస్తున్న అమాలి కార్మికులను కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆయన ఘోరంగా విమర్శించారు. అసలే రాదనుకున్న రైతుబంధును

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గర్జించడంతో దెబ్బకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులను జమ చేస్తున్నట్లు ఎంపీపీ తెలుపుతూ ఈనెల 13 న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మన పార్లమెంటు అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కార్మికులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, పార్టీ బాధ్యులు నామాల



రవి, కుంచం వెంకన్న, కందుల వెంకన్న, కోగంటి ప్రభాకర్, కొండల్, కందుల శ్రీనివాస్, బరిగెల వీరన్న, ఆడెపు సదయ్య, కొత్తూరు రవి, రమేష్, గంగాపురం హరీష్ తదితరులు పాల్గొన్నారు

# గరీబోడి బలమైన ఆయుధం ఓటు మాత్రమే ప్రజాసంక్షేమం అభివృద్ధి పై ఆలోచన చేయాలే

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం కాటారం మండలం దేవరంపల్లి,

దామెరకుంట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ తెలుసుకోకపోతే మన బాగుపడుమని గుర్తించాలన్నారు. మన ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మంథని ఎమ్మెల్యే నిన్నటి వరకు అనేక సమావేశాల్లో భయభ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు 35ఎంఎం ట్రైలర్ చూపించామని, ఇక నుంచి 70ఎంఎం సినిమా చూపిస్తామని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే ఈనాడు మన ఓటు కోసం ఉపాధి హామీ పని ప్రదేశాలకు వచ్చి గరీబోళ్ల నడుమ కింద కూర్చున్నాడని, ఓటుకు ఉన్న విలువ అలాంటిదని ఆయన వివరించారు. ఆనాడు ఓటు హక్కు కేవలం ధనవంతులు, విద్యావంతులు, భూస్వాములు, ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు మాత్రమే ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, బ్రాహ్మణీయ పాలకులు అంటే డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ అందరికి ఓటుహక్కు ఉండాలని కొట్లాడి ఓటుహక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని,మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా కేసీఆర్ ఇచ్చే రూ. 2016పింఛన్ సొమ్మును రూ. 2వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, అభివృద్ధి పనులు చేస్తే బాగా డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెస్సోళ్లు బదనాం చేసి ప్రజల నుంచి దూరం చేశారని అన్నారు. గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్నది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తనలాంటి గరీబోళ్లు పైకి రావద్దని, రాజకీయంగా ఎదుగవద్దని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, 50ఏండ్లు వాళ్లు అధికారం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్తున్నారని, అబద్దాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, అలాంటి అబద్దాలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఆయన సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని ఆయన తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## అటవీ గ్రామాల ప్రజలపై కనికరించి క్వారీలలో ఉపాధి అవకాశాలు కల్పించేనా



జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో గత ప్రభుత్వం హయాంలో కూలీలకు ఉపాధి అవకాశం కల్పించే విధంగా 6 ఇసుక క్వారీలను మంజూరు చేసింది మంజూరైన అంబట్ పల్లి,పంకెన,పెద్దంపేట్ గ్రామాల పరిధిలో క్వారీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆయా క్వారీలు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా గోదావరి ప్రాంతంలో భారీ యంత్రాలతో తవ్వకాలు చేస్తూ ఇసుకను ఒడ్డున డంపింగ్ చేస్తున్నారని కూలీలకు ఉపాధి కల్పించాల్సిన క్వారీలలో ధనార్జనే లక్ష్యంగా కాంట్రాక్టర్లు అక్రమాలకు తెర లేపుతూ భారీ యంత్రాలతో పనులు నిర్వహిస్తున్నారు. ఉపాధి లేక ఇబ్బందులెదుర్కొంటున్నామని క్వారీలలో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు క్వారీలలో నిర్వహిస్తున్న పనులను అడ్డుకున్నారు. ఇకనైనా గ్రామాలలోని బీద కూలీలపై కనుకరం చూపించి ఉపాధి అవకాశాలు కల్పించండని క్వారీల గుత్తేదారులతో పాటు అధికారులను వేడుకుంటున్నామని వెల్లడించారు. దీంతో కాంట్రాక్టర్ క్వారీ వద్దకు చేరుకోవడంతో నిబంధనల ప్రకారం గ్రామ ప్రజలకు క్వారీలో ఉపాధి అవకాశం కల్పించాలని కోరడంతో నిబంధనల ప్రకారం మ్యానువల్ పద్ధతిలో కూలీలతో ఇసుక డంపింగ్ చేస్తే తమకు వర్కౌట్ కాదని కాంట్రాక్టర్ ససేమిరా అన్నట్లు ప్రజలు తెలిపారు ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కల్పించాలని క్వారీలు మంజూరు చేసిందని ప్రజలు కాంట్రాక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేయడంతో టాక్టర్ తో పాటు కూలీలకు ఒక ట్రిప్పుకు 500 రూపాయలు ఇస్తామని కాంట్రాక్టర్ అనడంతో టాక్టర్ కిరాయతో సంబంధం లేకుండా కూలీలకే ఒక ట్రిప్ కు 500 రూపాయలు ఇవ్వాలని ప్రజలు కోరడంతో ఆ పద్ధతిలో డబ్బులు చెల్లిస్తే క్వారీ వర్కౌట్ కాదని అనడంతో అలా వర్కౌట్ కాకుంటే క్వారీలలో యంత్రాలతో పనులు జరుపవద్దని నిలిపివేయాలని ప్రజలు కాంట్రాక్టర్ కి తెలిపారు ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు అటవీ గ్రామాల కూలీలపై కనికరం చూపి క్వారీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం.

### ఎంపీటీసీ మూడు పూల్ సింగ్.



ఖానాపురం మే 7 వుదయం ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ గెలిపే లక్ష్యంగా గ్రామాల్లోని ఉపాధి పనుల వద్ద విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు మూడు పూల్ సింగ్ తెలిపారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం గ్రామంలోని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్, నాయకులు పులిగిల నాగరాజు, మచ్చ వెంకన్న, రాగం మల్లేష్, బైరి సునీల్, రేఖ శ్రీను, అంబాటి ఇంద్రారెడ్డి, ఎస్ కే సిద్ధప్ప, రవికుమార్, యాకన్న, ఉపేందర్, స్వామిదాస్, కార్తీక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజి శాసనసభ్యులు హన్మంత్ శిందే ప్రచారం..



(వుదయం(ప్రతినిది)కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తెలంగాణ మహారాష్ట్ర సరిహదులో గల సలాభాతపూర్ లో జుక్కల్ నియోజకవర్గం మాజి శాసనసభ్యులు హన్మంత్ శిందే ప్రచారం ప్రారంభిస్తూ ఇంటి టి ప్రచారం చేస్తూ బిఆర్ ఎస్ హయం లో ఎనో సంక్షేమ పథకాలను అమ్మాలోకి తీసుకొచ్చింది మరియు అభివృద్ధి సాధ్యం కావాలంటే కేవలం బిఆర్ ఎస్ తో సాధ్యం అన్నారు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ కు కారు గుర్తుకు ఓటేసి భారీ మేజార్టీ తో గెలిపించాలని ఓటర్లను పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో తజా మాజి సర్పంచ్ గఫార్ మండలం యూత్ అధ్యక్షులు సచిన్ రవి తులసి రామ్ రాజు పాల్గొన్నారు..

## పిలిస్తే పలికే మన గీతక్క??



లింగాల మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు స్వతంత్ర మహిళా అభ్యర్థి శ్రీ గాలిమూడి గీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ రకాల వ్యాపారస్తులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపిగా గెలిపిస్తే నాగర్ కర్నూల్ జిల్లాకూ పాలిటెక్నిక్ కళాశాలనూ తీసుకొస్తానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లింగాల మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని వ్యాఖ్యానించారు. స్థానికురాలు, మన ప్రాంత ముద్దుబిడ్డ అయిన గీతక్కకూ ఈ నెల 13న జరిగే పోలింగ్ లో మీ అమూల్యమైన ఓటు సీరియల్ నెంబర్ 13, ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీను మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అచ్చంపేటకు కేటీఆర్ రాక...

అచ్చంపేట 2024 మే07 (వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా.... ఈ నెల 08న అచ్చంపేటకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నట్టు నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %ూ% అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా అచ్చంపేటలో నిర్వహించనున్న రోడ్ షో కార్యక్రమానికి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా హాజరవుతారని, అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, నాయకులు శంకర్ మాదిగ, కుత్బుద్దీన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మోదీ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం



జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)దేశంలో జరిగే అవాంఛనీయ పరిణామాలకు ముగింపు పలకాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందని, పెద్దపెల్లి నియోజకవర్గంలో గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ ఇర్షాద్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దేశంలో బాంబు దాడుల గురించి ప్రస్తావిస్తున్నారని. కాంగ్రెస్ హయాంలోనే నేరస్తులను పట్టుకుని జైలుకు పంపారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు జైలు నుండి విడుదలై ఈరోజు పార్లమెంటు సభ్యులయ్యారని విమర్శించారు. బిజెపి 10 సంవత్సరాలుగా అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చేసిన హామీ నేటి వరకు నెరవేరలేదని ,దేశంలోని ప్రతి పౌరుని ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే పుస్తెలు అమ్ముకోవాల్సిన పరిస్థితులు వస్తాయని స్వయంగా దేశ ప్రధాని మోదీ అనడం విడ్డూరంగా ఉందన్నారు .గత 55 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఎంతమంది స్త్రీలు తమ పుస్తెలు అమ్ముకున్నారో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

ఇంటెలిజెన్స్ నివేదికలను మోదీ పట్టించుకోని విధానం వల్లనే పుల్వామాలో 45 మంది సైనికులు మరణించారని ఆరోపించారు. అప్పటి గవర్నర్ ఈ విషయమై మోదీని హెచ్చరించినా ఆయనను ఖాతరు చేయకుండా పదవి నుండి తొలగించారని, భారతదేశంలో ముస్లిం సమాజం అనేది లేకపోతే మోదీ భారత ప్రధాని కాగలిగే వారా అని ప్రశ్నించారు. చాయ్ అమ్మే వ్యక్తిని భారత ప్రధానిగా చేసిన భారతరాజ్యాంగం పట్ల మోడీకి గౌరవం లేదని రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రధానమంత్రిగా పదవి చేపట్టాక మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీల పైనే ఎక్కువ దాడులు జరిగిన మాట వాస్తవం కాదా అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలో ఒక దళితురాలు గంగా నదిలో స్నానానికని వెళితే బట్టలు విప్పి కొట్టించిన చరిత్ర మోడీ ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. మణిపూర్ లో ఒక సైనికుని భార్యను బట్టలూడదీసి ఊరేగించినప్పటికి మోడీ ఏమి చేయలేకపోయారని, ఇది భారత ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో దారుణ హత్యాకాండ జరిగిందని బిల్కిస్ భానును బలాత్కరించిన నిందితులను ప్రభుత్వం జైలు నుంచి విడిపించి వారిని సన్మానించడం దారుణమని అన్నారు. బిల్ ఖీస్ బానుతో పాటు 13 మంది మహిళలను గర్భవతులని కూడా చూడకుండా త్రిశూలాలతో పొడిచి దారుణ హత్యాకాండకు పాల్పడింది ఆయన హయాంలోని అని ఆరోపించారు. ప్రతి భారత పౌరుడు ఆలోచించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే ప్రభుత్వానికి, రాజ్యాంగాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ హయం లోనే మహిళలకు హక్కులు..

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీ తో గెలిపించండి..**

**బిఉప్పునుంతల మండలం మహిళల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ...**



అచ్చంపేట 2024 మే07 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా....ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి సతీమణి రాజ భాన్సిదేవి ఉప్పునుంతల పట్టణ కేంద్రం

యశోద ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మహిళ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూడాక్టర్ మల్లు రవి సీరియల్ నెంబర్ 4 హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని అన్నారు.ఇందిరా గాంధీ హాయంలోనే మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు, హక్కులు కల్పించబడటం జరిగిందని గుర్తుకు చేశారు.పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, సగం జనాభా పూర్తి హక్కుల ద్వారా మహిళలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందనిఅంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలవారి ఇచ్చే గౌరవ వేతనాన్ని పెంచుతామని అన్నారు.సావిత్రీబాయి ఫూలే హాస్టల్ పథకం ద్వారా దేశవ్యాప్తం గా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టలు ఏర్పాటు చేస్తామని, దేశవ్యాప్తంగా ఈ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని పార్టీ హామీ ఇచ్చింది అని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,ఉచిత గ్యాస్ సిలిండర్ అనేక హామీల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.మే 13 వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తో బీసీల అభివృద్ధి!

**ప్రధాని మోడీ, కేసీఆర్ బీసీల ను మోసం చేశారు.!**

**కాంగ్రెస్ కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు..!**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**



హనుమకొండ, మే 07(వుదయం ప్రతినిధి) : దేశవ్యాప్తంగా బీసీ సమస్యలు పరిష్కారం కావాలన్నా కులగనణ చేయాలన్న కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో బీసీ సంఘాలు ఇండియా కూటమికి మద్దతు ఇస్తున్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులకుబీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని రవికృష్ణ గౌడ్ ప్రకటించారు. దేశంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయని, అలాగే పార్టీలకు దూరంగా ఉంటే తమ సమస్యలు పరిష్కారం కావన్నారు. దేశవ్యాప్తంగా కులగనణ చేపడతామని బీసీ జనాభా ప్రాతి పదికనఓబీసీ రిజెర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని రవి కృష్ణ గుర్తు చేశారు.బీసీ లో యూనిట్ లేకపోవడంతో, చైతన్యం లేక ఇన్నేళ్లు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ బిడ్డగా చెప్పుకొనే ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్లుగా బీసీలను మోసం చేశారని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పదేళ్లుగా బీసీలను అడగడుగున రాజకీయంగా అడ్డుకుంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను బీసీలు కాల్చి వాత పెట్టారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ గెలిస్తే మొదటి సంతకం బీసీ కుల గణన పై మొదటి సంతకం చేస్తామని చూపినట్లు గుర్తు చేశారు.ఎంపీ ఎన్నికల్లో బీసీలందరు ఐక్యమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, తమ్మల శోభారాణి, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్,బోనగాని యాదగిరి గౌడ్,పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజగోపాల్, ఆముదాల మల్లేశం గౌడ్,దేవేందర్,జ్ఞానేశ్వర్, ఏరుగొండ రమేష్,కాసగాని అశోక్,పంజాల మధు,గూడూరు బాలాజీ,రాము, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో బహుజన సమాజ్ పార్టీ నుండి 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు

జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో మహాదేవ్ పూర్,మహాముత్తారం కాటారం,మంథని నియోజకవర్గానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరం అని అన్నారు బీజేపీ పార్టీ రాజ్యాంగమును తిరుగా రాస్తాం అని చెప్తున్న నేపథ్యంలో. రాజ్యాంగాన్ని కాపాడే శక్తి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని రాజ్యాంగ వ్యవస్థలను కాపాడేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.అన్నారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రచించి, రాజ్యాంగాన్ని స్ఫూర్తి సమానత్వాన్ని, ప్రతి ఒక్క వ్యక్తికి సమాన హక్కులు కల్పించి వ్యవస్థలను నిర్మాణం చేసేది రాజ్యాంగం స్ఫూర్తి.అని అన్నారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా 75 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బడుగు వర్గాలకు,బీసీ లకు, మైనారిటీ లకు మేలు చెయ్యాలని సమానత్వాన్ని తిసుకరావాలని ఆలోచన చేస్తున్న తరుణంలో బీజేపీ పార్టీ రాజ్యాంగం స్ఫూర్తి ని పక్కన పెట్టాలని చూస్తున్న సందర్భంలో ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని అన్నారు రాజ్యాంగమును తిరుగా రాస్తాం అంటే మాట్లాడని బిఆరెస్ పార్టీ అనేక సందర్భాలలో బీజేపీ పార్టీ కి సపోర్ట్ చేసింది.బీసీ,ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్ ల పేద వర్గాలకు గురించి మీ అలోచిన విధానం ఏంటిదని స్పష్టంగా బీజేపీ వారిని అడుగుతావున్నాము.బీజేపీ అనుసరిస్తున్న విధానం స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలి.అన్నారు బీజేపీ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పోతున్న తరుణంలో రిజర్వేషన్ లు



ఎత్తివేయాలని చూస్తున్న సందర్భంలో బీజేపీ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదు.అని రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థ లు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థలు నడిపిస్తోంది.సోనియా గాంధీ,రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గె , ఓబీసీ లకు కుల గణాన కార్యక్రమం రాష్ట్రము లో మొదలు పెట్టడం జరిగింది.జనాభా కుల గణన ప్రకారం బడ్జెట్ కేటాయింపు చేసుకొని రాహుల్ గాంధీ నాయకత్వంలో జనాభా ప్రతిపాదికన అ శాతం వారికీ ఆర్థికంగా,సామాజికంగా రాజకీయంగా హక్కులను కల్పియాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో నిర్ణయం తీసుకోని బీసీ లకు కుల విభజన ఒక విప్లవత్మకమైన అలోచన చేసి ముందుకు తిసుకెళ్తున్నాము.అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈ రోజు ముందుకు వచ్చి బహుజన సమాజ్ పార్టీ వారికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కు మీ అమూల్యమైన ఓటు ను చేతి గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి**

**పౌర సమాజం ఓటును హక్కుతో పాటు బాధ్యతగా గుర్తించాలి**

చెన్నరావుపెట. మే. 7 (వుదయం న్యూస్ ప్రతినిధి)గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్షులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి మండల సమైక్య అధ్యక్షురాలు ఖుర్దారి హైమా అధ్యక్షతన ఓటు హక్కు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వికలాంగ, వయోవృద్ధుల మండల సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా గతంలో మాదిరిగా క్షేత్రస్థాయి సిబ్బందిగా వివో ఏలు నిబద్ధతతో పూర్తిస్థాయిలో పనిచేసి 100% వయోవృద్ధుల వికలాంగుల ఓటింగ్ సరళిని పెంచే విధంగా కృషి చేయాలని, బూత్ లెవెల్ సిబ్బందితో కోఆర్డినేషన్ చేసుకొని స్పష్టమైన రూట్ మ్యాప్ తో పికటింగ్ డ్రాపింగ్,తో గుర్తించబడిన వయోవృద్ధులకు, వికలాంగులకు, ఎవరిపైన ఆధారపడకుండా, స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా, ఎన్నికల కమిషన్ ఆదేశాను సారం ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యము, వీల్ చైర్ సౌకర్యాన్ని అందింస్తూ, వివో ఏలు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతాయుతంగా ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని,



ఏపిఎం ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సుజాత, స్వరూప, వివిధ గ్రామాల ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, శ్రీలత, క్షేత్రస్థాయి సిబ్బంది అస్మా సుధా మంజుల ఐలయ్య , శ్యామ్, కుమారస్వామి, సమైక్య సిబ్బంది రజిత, ఉమా మొదలగున వారు పాల్గొన్నారు.

# ఆగష్టు 15 లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతాం....

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట 2024 మే07 (వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్.... నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వంగూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రచారం నిర్వహించడం జరిగింది.

ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రైతు భరోసా వచ్చింది అన్నదాతల అకౌంట్లో డబ్బులు జమ చేసింది

ఆగస్టు 15 వరకు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వంగూరు మండలం ఉల్పర, పోతిరెడ్డి పల్లి, రంగాపూర్ తాండ గ్రామాలలో రోడ్ షో ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు భరోసా కల్పించారు.

అదేవిధంగా గ్రామ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు మల్లు రవి గెలుపు కోసం గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన ఐదు గ్యారంటీల గురించి, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అమలు చేసే 1.యువ న్యాయం,2.సామాజిక న్యాయం,3.మహిళా న్యాయం,4.రైతు న్యాయం,5.కార్మిక న్యాయం

ఐదు గ్యారెంటీ ల గురించి గడపగడపలో వివరించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పేద ప్రజలకు సంక్షేమా పథకాలను అందించిన కాంగ్రెస్ పార్టీకి మనమెంతో రుణపడి ఉన్నామని మే 13వ రోజున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మల్లు రవి ని



భారీ మెజార్టీ తో గెలిపించి రాహుల్ గాంధీకి బహుమానం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, జిల్లా డీసీసీ సెక్రెటరీ శంకర్ యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండురంగ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

**- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి**

**–దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క**



మధిర మే 07( వుదయం ప్రతినిధి)::: పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం పరిధి బోనకల్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.లిమాది పేదల ప్రభుత్వం: భట్టిలి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్ , సీనియర్ నాయకులు కోట రాంబాబు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బేజారు.. కారు పరారు..

**పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



రాయపర్తి మే 7( పీపుల్స్ డైరీ): పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బేజరు. కారు పరారు కావడం ఖాయమని వరంగల్ కడియం కావ్య గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటు సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని పాలకురి

నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం కేశ్వపురం ఎర్రకుంటతండా, జికురాం తండా, కొలనపల్లి, కొండూరు, రాయపర్తి గ్రామాలలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకరమైన పానిజాన్ని నివారించేందుకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుగెలిపించుకోవాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు.రాష్ట్ర విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలంటే తెలంగాణ రాష్ట్ర నీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఈరెడ్డినర్సింహ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు , మచ్చ లక్ష్మీనారాయణ,

కాంచనపల్లి వనజారాణి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోచ్ ఖాన్ , మండల యూత్ అధ్యక్షులు ఎండి మైహిమూద్, మాజీ సర్పంచులు ఎండి ఉస్మాన్, ఐత ఉప్పలయ్య, కోతి వీరన్న , గారే బిక్షపతి, ఐత సాంబయ్య,అయిత కమలాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ్జ సుధాకర్, మచ్చ రమేష్,గ్రామ ఉపాధ్యక్షులు చిలుముల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం కోనరావుపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు అనంతరం వెల్లుల్ల గ్రామ రైతులను కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి గెలిపించాలని కోరుతూ అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

## ☐రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

## ☐కొత్తగూడ ఎస్సై వి.దిలీప్



కొత్తగూడ మే 07(వుదయం ప్రతినిధి ):అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు. మండలంలోని పొగుళ్లపేల్లి గ్రామం లో మంగళవారం రోజున మధ్యాహ్నం 2:00 గంటల ప్రాంతంలో కొత్తగూడ ఎన్ఐ వీ. దిలీవ్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా %ఝా02ఖా%0103 నెంబర్ గల ఆటో వాహనం అనుమానస్పదంగా కనిపించగా అపి తనిఖీ చేయక అందులో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే పిడిఎస్ రైస్ 04.50 క్వింటాలు పట్టు బడింది.పట్టుబడిన వ్యక్తి యొక్క వివరాలు పులిగిల్ల భాస్కర్, తండ్రి /సారయ్య వయస్సు: 31 సంవత్సరాలు,ఆటో డ్రైవర్, గ్రామం /నర్సంపేట.ఇట్టి వాహనాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్సై దిలీప్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్ ఉచిత రేషన్ బియ్యం పట్టివేత



చింతలమానేపల్లి, మే 7 (వుదయం ప్రతినిధి) మండలం తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యంను మంగళవారం గూడెం మీదుగా మహారాష్ట్ర కు అక్రమంగా తరలిస్తుండడం

గమనించి 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 5 మోటర్ సైకిల్, ఒక్కా ఆటో ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు. కొందరు దళారులు గ్రూపులుగా తయారై పేద ప్రజలకు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను రేషన్ షాపుల వద్ద కాపులు కాస్తూ పోటీ పడుతూ మరి తక్కువ ధరలకు ఇష్టానుసారంగా కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలించి ఎక్కువ ధరలకు అమ్ముకుని కాసులు పోజేసుకుంటున్నారు. ఉచిత రేషన్ బియ్యం

పక్కదారి పడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టే వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుస లాడుతున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయాలలో మోటారు సైకిళ్, ఆటో లపై రేషన్ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా పక్కదారి పడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టే ఎందుకు వ్యవహరిస్తున్నారని పలువురిలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులకు దళారులు ప్రతినెల ముడుపులు చెల్లించే రేషన్ దందా కొనసాగిస్తున్నారా అని గ్రామాలలో పలువురు అనుకోవడం చర్చనీయాంశంగామారింది.

# రాజోలి లో పోలీసు కవాతు



అలంపూర్ వే 7 (వుదయం ప్రతినిధి)రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజోలి పట్టణ కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకునే పరిస్థితిని కల్పించడంలో భాగంగా ఈ కవాతు నిర్వహించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలి ఎస్సై జగదీష్ పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో బోనులో చిక్కిన చిరుత



నారాయణపేట టౌన్ వే07(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా లేగ

దూడ లను హతమారుస్తూ, ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న చిరుత ఎట్ట కేలకు అటవీశాఖ అధికారు ల బోనుకు మంగళవారం తెల్లవారుజామున చిక్కింది. మండల పరిధిలోని నంది గామ, దుప్పటిగట్టు, గోకు ల్‌నగర్, గొర్లోనిబావి పరిస రాలలో గత కొన్ని వారాలు గా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. దీంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమా చారం అందించారు. లేగ దూడలను హతమార్చిన విధానాలు, పాదముద్రల ను సేకరించిన అధికారులు చిరుతపులిగా గుర్తించారు. సోమవారం రాత్రి నందిగా మ,పరిసర ప్రాంతాలలో చిరుత ఉన్నట్లు గుర్తించి,బోను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు చిరుత బోనులో చిక్కడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా బోనులో చిక్కిన చిరుతను సురక్షిత ప్రాంతాలకు తరలించ నున్నట్లుగా అటవీశాఖ అధికారులు

# ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడమే దేశ ప్రజల ఆకాంక్ష,

## గిరిజన మోర్చ జిల్లా మాజీ కార్యదర్శి భూక్య లక్పతినాయక్,



ఖానాపురం వే 7 వుదయం ప్రతినిధి.ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడమే దేశ ప్రజల ఆకాంక్షని గిరిజన మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి భూక్య లక్పతినాయక్ దేశ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట, జిల్లా, డివిజన్, గ్రామ,త%శీ%డల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ప్రధానమంత్రిదాని అలాంటి వ్యక్తిని మరల మూడోసారి ప్రధాని చేస్తే పల్లె నుండి దేశం వరకు అనేక అభివృద్ధి జరుగుతుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నిలం మదు గారికి మద్దతుగా ప్రచారం



కుకునూర్ పల్లి 07మే (వుదయం ప్రతినిధి):కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామ ఇంటింటి ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ గవర్నమెంట్ చేసిన చేయబోతున్న పథకాల గురించి గ్రామం ప్రజలకు తెలియజేస్తూ నీలం మధు ముదిరాజ్ ఎంపీ అభ్యర్థి కి మీ అమూల్యమైన ఓటును చేయాలని కోరుతున్నాము లకుడారం గ్రామ కార్యకర్తలు మరియు డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి గారు మరియు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది

# బహిరంగ సభకు తరలిన భాజపా శ్రేణులు...



అనంతగిరి,వే 7(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కోదాడ పట్టణంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామం నుండి ఆ పార్టీ నాయకులు కొలిచలం శ్రీను, ఆలేటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బిజెపి కార్యకర్తలు ఊరేగింపుతో తరలి వెళ్లారు. నల్లగొండలో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు ఖాయమని, దేశవ్యాప్తంగా ప్రజలు నరేంద్ర మోడీనే ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని వారు ఈ సందర్భంగా అన్నారు. సభకు తరలి వెళుతున్న ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

## మానవత్వం చాటుకున్న ఎంపిడిఓ శ్రీనివాస్



బెల్లంపల్లి, వే07 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండల ప్రజా పరిషత్ అధికారి పరికిపండ్ల శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా మండలంలోని మాదారం ప్రభుత్వ పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల తనిఖీ కి వెళ్లగా పాటశాల సమీపంలో ఒకే ఇంట్లో ముగ్గురు మానసిక దివ్యంగులు అంజలి,అఖిలేష్,అన్వేష్ లను చూసి చలించిన ఎంపిడిఓ వెంటనే వారికి రూ.1000 ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఆ కుటుంబ పరిస్థితి ఆడిగితెలుసుకోగా అటెల్లి తిరుపతి డ్రైవర్, పద్మ కూలి నిరుపేద కుటుంబం అని తెలుపగా ఎంపిడిఓ మానసిక దివ్యంగుల పాఠశాలలో చేర్పించి భవిషత్తు లో అండగా ఉంటానని చెప్పారు.

# అనారోగ్యం తో విలేఖరి మృతి.



లక్షెట్టిపేట మే 7: (వుదయం విలేఖరి): పట్టణంలోని మహారాజుల కాలనీకి చెందిన వేల్పుల తిరుమలేశ్ ఆంధ్రప్రభ దినపత్రిక లో పనిచేసే పాత్రికేయుడు మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు.

# వారసంత లో కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా కారు గుర్తు ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండల కేంద్రంలోని మంగళవారం వారసంత లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భరాస పార్టీ

బలపరిచిన పెద్దపల్లి పార్లమెంట్, అభ్యర్థి,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.బ్యాలెట్ పై 2వ నెంబరు కారు గుర్తు కు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని లింగంపల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ భవిష్యత్తు ను నిర్ణయించేవి ఈ ఎన్నికలనీ,ఓటు ఎ ే ే స ట ఎ ్ ) ) ) డ ్ ం ఆలోచించివేయాలని,ఆరు గ్యారంటీల అబద్ధాలతో అధికారంలోకి వచ్చి,మళ్లీ ప్రజల్ని మోసం చేసి ఎన్నికల్లో గెలువాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి మీ ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు.అదానీలకు సంపద దోచిపెట్టే మోడీ బీజేపీ పార్టీకి ఓటు వేయద్దని,హైదారాబాద్ లో ఉండి వారానికి ఒకరోజు వచ్చే వారు కావాలా? ఒక సారి ఓటు వేస్తే 5 సంవత్సరాలు అందుబాటులో ఉండే నాయకుడు కావాలా? ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం అనుకున్న పార్టీ బీఆర్ఎస్ ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా మాజీ డైరెక్టర్ వెన్నెంపల్లి మహేష్ ,మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, ప్యాక్స్ డైరెక్టర్లు తోట సుధాకర్,ఇబ్రహీం,మండల నాయకులు అన్నమనేని అరుణ, తోపాటు నాయకులు, కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాహంగిర్ గెలుపుతోనే నియోజక వర్గ అభివృద్ధి సాధ్యం

## - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



యాదాద్రి భువనగిరి / మే 07 వుదయం పతినిధి : జాహంగిర్ గెలుపుతోనే నియోజక వర్గ అభివృద్ధి సాధ్యం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ మండలం ముషీపట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నియోజక వర్గం నుండి వివిధ పార్టీలనుండి గెలచిన నాయకులు, తమ స్వార్ధ ప్రయోజనాలు, పదవుల కోసం పార్టీలు మారడం తప్ప, ప్రజా సమస్యలు పట్టించుకున్న పరిస్థితి లేదని, దశబ్ద కాలంగా బునాదిగాని కాల్వ, సాగు నీరు అంధించే అనేక ప్రాజెక్ట్ లు పూర్తి కాలేదని, పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్పటల్ లలో, సరియైన స్పిబ్బంది లేక, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. నియోజక వర్గంలోని బునాది గాని కాల్వ, గందమళ్ళ, బస్వపురం, ప్రాజెక్ట్ లు పూర్తి చేసి, సాగునీరు అందించాలని, బీబీనగర్ ఏయిమ్స్ లో, పూర్తి స్థాయిలో సిబ్బందినీ నియమించి, ప్రజలకు సేవలు అందించాలని, అనేక ఉద్యామాలు నిర్వహించటమే కాక, మూసి ప్రక్షాలన చేవట్టాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు పాదయాత్ర చేసిన, పోరాట చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ అభ్యర్థి జాహంగిర్ ని గెలిపిస్తే, సమస్యలు పరిస్కారం కావడంతో పాటు, నియోజక వర్గం అభివృద్ధి జరుగుతుందని, ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంశీ అభ్యర్థి కాదు... రేవంత్ షాడో

## నామాజీ విమర్శ



నారాయణపేట టౌన్ మే07(వుదయం ప్రతినిధి)వంశీ చందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాదని సి ఎం.రేవంత్ శాడోనని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ విమర్శించారు.మంగళ వారం ఆయన నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు

.బిజెపి అభ్యర్థి డి కే.అరుణ ను పెద్ద మెజారిటీ తో గెలువ బోతున్నదని అన్నారు.అరుణ కు వస్తున్న ఆదరణకు తట్టుకోలేక ఆడపడుచు అని చూడకుండా అనరాని మాటలు ఆడుతూ అవహేళన చేస్తున్నారని అన్నారు.అదే అరుణ గెలుపుకు నిదర్శనమని అన్నారు.

లిఅయోధ్య లో రామ మందిరం నిర్మాణం కోసం పోరాడీ జైలు జీవితం గడిపిన రోజులకు నేడు ప్రధాని నరేంద్ర మోడీ అందరికీ మందిరం నిర్మించి ఫలితం చూపించాడని అన్నారు.

అరుణ ఈ జిల్లా వ్యక్తి.మినిస్టర్ చేసిన అనుభవం,ప్రజల కోసం పని చేసే తత్వం కలిగిన వ్యక్తి.అన్నారు.ఇప్పటి వరకు పేదల కడుపు నిండుతున్నదంటే మోడీ చలువే అని అన్నారు. ఇచ్చే ఉచిత రేషన్ బియ్యం వల్ల

హర్ హర్ మోడీ హర్ ఘర్ మోడీ అని ప్రజలు అంటున్నారన్నారు.ఈ నెల 8నఉదయం 10 గంటలకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు వస్తున్నారని తెలిపారు.ఆయనే ప్రధాని మోడీ నారాయణపేట పర్యటన వివరాలు వెల్లడిస్తారని తెలిపారు.ఈ సమావేశం లో బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి,ప్రదీవ్ గౌడ్,సదానందం,పి.శ్రీనివాసులు,నర్సింహులు,సిద్ది వెంకట్రాములు,రఘు రామయ్య గౌడ్

# మేడిగడ్డ బ్యారేజీ లో దెబ్బతిన్న పిల్లర్ ల పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి మే 7(వుదయం ప్రతినిధి)కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపట్టిన న్యాయ విచారణలో భాగంగా జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలిసి మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ కి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి

స్వాగతం పలికారు. 20 నంబర్ పిల్లర్ మేజర్ గాను, 19, 21 పిల్లర్లు పాక్షికంగా కుంగిన పిల్లర్లును కమిషన్ కు సంబంధించిన అధికారులు, నిపుణుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్ పై ఏడో బ్లాకులో వంతెన పై కాలి నడకన సాగుతూ అణువణువునా పరిశీలించారు. ఏడవ బ్లాక్ లో 20 పిల్లర్ దెబ్బతిన్న ప్రాంతాన్ని చూసి అధికారుల నుంచి వివరాలను సేకరించారు. బ్యారేజి దిగువకు చేరుకొని19, 20, 21 పిల్లర్లను పరిశీలించారు. పిల్లర్లు కింది భాగంలో వచ్చిన పగుళ్లను పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న పరిస్థితులు, పిల్లర్లు కుంగుబాటు పై పలు అంశాలపై అధికారుల ద్వారా వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయం పై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో

కమిషన్ పర్యటన చేయుడం జరుగుతుందని, ఇరిగేషన్ శాఖ నిపుణులతో కలిసి మేడిగడ్డ బ్యారేజి పరిశీలించడం జరిగిందని తెలిపారు.పరిశీలనలో వెలుగులోకి వచ్చిన విషయాల పై ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం జనరల్ అనిల్ కుమార్, ఓ అండ్ ఎం ఈఎన్సీ నాగేందర్ రావు, సిఈ సుధాకర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ సి ఈ వెంకట కృష్ణ, ఈ ఈ తిరుపతి రావు, ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ రజనీష్ తదితరులు పాల్గొన్నారు. తడిఅతర

# ఆత్రం సుగుణదే విజయం

తానూర్ మండలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం బి చంద్రకాంత్ యాదవ్ బోర్గవ్



నిర్మల్ జిల్లా తానూర్ మండలం మే 06 (వుదయం విలేఖరి )మండలం లోని పలు గ్రామాల్లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించే లక్ష్యంగా గడపగడపకు విస్తృత స్థాయి ప్రచారం ఎల్వత్, వాడోన, ఖర్బాల, తొండల, జవల బి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించడం. జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుబంధు యధావిధిగా ప్రారంభించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం లో కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే మనకు మరెన్నో అభివృద్ధి పనులు చేసుకోవచ్చు ఉపాధి హామీ పని రూపాయలు కూడా మన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వస్తే 400 రూపాయల వరకు పెంచుతామని రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ సొసైటీ నారాయణరావు పటేల్, బి చంద్రకాంత్ యాదవ్, కో ఆప్షన్ మెంబర్ గోవింద్ రావు పటేల్, కోలూరు ఎంపీటీసీ సురేష్ పటేల్ బస్వేశ్వర్ పటేల్ ఎంపిటిసి ఏ ల్వత్ ఎంపిటిసి తొండల మాజీ సర్పంచ్ లస్మన్న కర్బలా మాజీ ఉప సర్పంచ్ గడేకర్ సంజీవ్ వాడోనా చంద్రశేఖర్ పటేల్ , హనుమంత పటేల్ లక్ష్మణ్ పటేల్, కర్బలా దిగంబర్ పటేల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది.

# గట్టు, ధరూర్ వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమం



గద్వాల మే 7 (వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ ఆదేశాల మేరకు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గట్టు, ధరూర్ ప్రభుత్వ ఆరోగ్య వైద్య సిబ్బంది వారందరికీ డీఎంహెచ్వో ఆఫీస్ లో ఎన్సిడి పై అవగాహన, అ భా కార్డ్ లింకింగ్ కొరకు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సీడీకి సంబంధించిన స్క్రీనింగ్ విషయాలు తెలిపి త్వరగా బిపి, షుగర్ వారికి అభా లింకింగ్ చేయాలని, ఫాలోఅప్ చేయాలని, సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ నెలలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ క్వాలిటీ చేయాలని వారంలో మూడు రోజులు రోజు 30 మంది క్యాన్సర్ స్క్రీనింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించి వ్యాధిగ్రస్తులను నిర్ధారించి ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్సూద్,ఎమ్పిహెచ్ లకు ఎమ్ఎల్ హెచ్పి, డాక్టర్స్ స్టాఫ్ సిహెచ ఓ ఆనందయ్య, సూపర్ వైసర్స్ స్టాఫ్ స్వర్ణలత,హీర్యా నాయక్, నర్సింహులు, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్స్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్టాఫ్ అందరు పాల్గొన్నారు.జ

## అనారోగ్యానికి గురైన ప్రైవేటు ఉపాధ్యాయునికి ఐదువేల ఆర్థిక సాయం

మాజీ సర్పంచ్ మొ క్త్తాల శేఖర్ ముదిరాజ్



వెల్దండ మే 7 (వుద యం ప్రతినిధి) అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్న మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు వెంకటయ్యను మంగళవారం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్ , రాజు నాయక్, హనుమంతు, శ్రీను తదితరులున్నారు

## కనకదుర్గమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి మే 7 (వుదయం ప్రతినిధి ): మండలంలోని కేశవాపురం గ్రామంలోని కనుకదుర్గమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాసరెడ్డి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు దుర్గమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణం చేయిస్తానని మాట ఇచ్చి తక్షణసహయం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంత ఖర్చైనా తాను ఇస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీనివాసరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించి శాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ యాకయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నమయ్య, శివ, సాగర్ రెడ్డి, సోమిరెడ్డి, చిలుముల్లా రాజు ,ఎన్ఎస్ యుఐ సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామ రాజుకు శత వర్ధంతి నివాళులు...



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి ),1924 మే నెల 7వ తేదీ ఉదయాన తన ఆచూకీ పోలీసులకు తెలిపి తనకు తానే పట్టుబడిన విప్లవ వీరుడు స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామ రాజుని అతి కిరాతకంగా కాల్చి చంపి తన నీచత్వాన్ని, దుష్ట స్వభావాన్ని బట్టబయలు చేసుకొన్నది ఆనాటి బ్రిటిష్ అరాచక ప్రభుత్వం. రామరాజు సజీవంగా పట్టుబడినాడన్న వార్తను టెలిగ్రాము ద్వారా మద్రాసు పంపిన తరువాత మేజర్ గుడాల్ అను నీచుడు కర్కశంగా కాల్చి ఒక యోధుణ్ని పొట్టన పెట్టుకున్నాడు. ఆ విప్లవ జ్యోతి ఆరిపోయి ఎందరికో వెలుగునిచ్చి వంద సంవత్సరాలయింది. అల్లూరి అభిమానులు లేని గ్రామం ఈనాటికీ లేదు. శ్రీ అల్లూరి వీరోచిత పోరాటం తెలియని తెలుగు వారు లేరు. అటువంటి మహనీయుని త్యాగాన్ని స్మరించుకొంటూ వారి 100వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లోని అల్లూరి సీతారామ రాజు కాంస్య విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి నివాళులర్పించారు. అల్లూరి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, గోపాలకృష్ణం రాజు, వెంకటపతి రాజు, దాట్ల సతీశ్, లక్ష్మీపతి రాజు, సత్య కాటేపల్లి, డాక్టర్ కిరణ్, ప్రసాద్ రాజు, దళపతి కృష్ణం రాజు, సత్యనారాయణ, నరసింహ రాజు, డా. మోహన్ రావు, రాజగోపాల్ రాజు, రమేశ్, సూరిబాబు, విజయ దుర్గ, నవ్య, సీత, అల్లూరి అభిమానులు, జాతీయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



జన్నారం,మే 7(వుదయం విలేకరి) మండలంలోని ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ అభ్యర్థి అత్రం సుగుణక్క గెలుపు కొరకై గ్రామంలో మంగళవారం రోజున ఉదయం కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దుర్గం గంగాధర్,ఎర్రోళ్ల భూమయ్య,రాచకొండ రాజేష్,తొడసం గంగు పటేల్,నమిలకొండ గోపి,చిట్యాల పోషన్న,కన్నడ భీమన్న,చిట్యాల లచ్చన్న,గుమ్ముల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# కోమురం భీమ్ అసిఫాబాద్, వుదయం ప్రతినిధి,

బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో రానివ్వద్దు.



బీజేపీ, ప్రభుత్వం, చేసిన వైఖరికి నిరసనగా, పెంచికల్ పేట్ మండలంలో దళిత సంఘాల నాయకులు, ప్రధాన చౌరస్తా నుండి , ర్యాలీగా మొదలుకొని, అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి , భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి, పూలమాల వేసి, వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ జిల్లా చైర్మన్ సిడెం.గణపతి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మన భరత రాజ్యగాని, బీజేపీ, ప్రభుత్వం తొలగిస్తామనడం చాలా సిగ్గుచేటని, ఈ రోజు ఆయన రాసిన చట్టాల ప్రకారం, ఆయన ప్రధాన మంత్రి, అయిన సంగతి మరచిపోయి, మాట్లాడున్నడని, బిజెపి ప్రభుత్వం ఏర్పడితే, ప్రజాస్వామ్యం అంతరించి పోతుందని, బీజేపీ, పాలిత రాష్ట్రాల్లో, దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, జరుగుతున్నాయని, ఎస్.సి, ఎస్.టి. రిజర్వేషన్లు పూర్తిగా తొలగిస్తారని, అందుకు , కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రావడానికి పార్లమెంట్ అభ్యర్థి , ఆత్రం సుగుణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, కదల.నారాయణ,మాజీ బీసీ, మోర్చా అధ్యక్షుడు,రాంటెంకి. సురేష్ , పెందుల. సుధాకర్, రాజ్ గొండ్ సేవసమితి సెక్రటరీ, డా, లహన్ రాజ్, మాజీ మోర్చా జిల్లా అధ్యక్షుడు, భక్తు. రాంచందర్, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్, లు దుర్గం. రాజన్న, భుజంగ రావ్, కో అప్షన్ సభ్యుడు సజీద్ సిడెం .అశోక్, ఆలం. నకారం, మనేపల్లి. రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

-కరీంనగర్ వాస్తవ్యులు మొక్క.నవీన్



ధర్మపురి మే 07(వుదయం విలేకరి): ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఓ సామాజిక సేవకుడు చొరవతో అమెరికాలో ఉంటున్న కరీంనగర్ కు చెందిన మొక్క నవీన్ అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి స్థానిక గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్ ను బహూక రించారు. ధర్మపురి మండలానికి చెందిన సుమారు 30 మంది యువతీ , యువకులు పోటీ పరీక్షలు రాయడానికి గ్రంథాల యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రంథాలయంలో చదువుకుంటున్నారు. వేసవి కాలం కావడంతో చల్లని నీటి సౌకర్యం కోసం వాటర్ డిస్పెన్సర్ ను దాతల ద్వారా పంపిణీ చేయిం చమని సదరు విద్యార్థులు సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ను సంప్రదించారు.

దాంతో రమేష్ అమెరికాలో ఉంటున్న తన మిత్రుడైన ముక్క నవీన్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా , అందుకు స్పందించి రూ. 8 వేల విలవ గల వాటర్ డిస్పెన్సర్ ను ఆన్లైన్ ద్వారా పంపించారు. సోమవారం ఇంచార్జ్ లైబ్రేరియన్ కవిత తో పాటు విద్యార్థుల సమక్షంలో గ్రంధాల యానికి అందజేశారు.

## 15వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డు భీముని దుబ్బాలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఆడేపు కమలా మధు దంపతులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే కాకుండా రాబోయే రోజుల్లో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం అందజేస్తామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 15వ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల నర్సయ్య శశి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను బొంద పెట్టాలి -

దేశ సంపదను అమ్ముకుంటున్న బీజేపీని ఓడించండి - ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్



యాదాద్రి భువనగిరి / గుండాల మే 07 వుదయం ప్రతినిధి : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను బొంద పెట్టాలి అని దేశ సంపదను అమ్ముకుంటున్న బీజేపీని ఓడించాలని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు. గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతు... బిఆర్ఎస్ స్వరాష్ట్రనికి బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరమని ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు. బిజెపికి ఓటేస్తే దేశానికి భవిష్యత్ ఉండదన్నారు. రిజర్వేషన్లు ఎత్తేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు కూడా కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కులమతాలకు చిచ్చు పెడుతున్నారు అని , బిజెపి పార్టీ నాయకులు రిజర్వేషన్లు ఎత్తేసేందుకు బిజెపి 400 సీట్లు అంటుందని, రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్లు ఎత్తేస్తారా అని ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే రిజర్వేషన్ల కుట్ర ఆగుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేస్తూ వచ్చారని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టాల్సిందేనని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే జనగణన చేస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని యాదగిరి గౌడ్ వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుస్తుందన్నారు. ప్రజల హక్కులను బిజెపి తొక్కి పెట్టాలని చూస్తోందని ధ్వజమెత్తారు. మతం పేరుతో రాజకీయం చేసే బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే బెదిరింపులకు దిగుతున్నారని ఈరసరపు యాదగిరి గౌడ్ మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ ఉండి మన తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్నారు.

# వర్షపు నీరును కాపాడుకోవడం మనందరి బాధ్యత...

: ఎమ్మెల్సీ రాజు, ఎమ్మెల్యే వివేకానంద

కోల రవీందర్ ముదిరాజును అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి ),పర్యావరణ పరిరక్షణ కోసం అనునిత్యం తపిస్తూ ఇంకుడు గుంతలు తీయండి, వర్షపు నీటిని ఒడిసి పట్టండి అంటూ పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ మద్దతును తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరారం కాలనీ లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వెళు తున్న సమయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తారసపడిన పర్యావరణ పరిరక్షణ వాహనాన్ని ఆపి పర్యావరణ పరిరక్షకుడు కోల రవీందర్ ముదిరాజుకు తమ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమృద్ధిగా నీరు, పచ్చదనం, సకాలంలో వర్షాలతో పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కావున పర్యావరణ ప్రేమికులే కాకుండా ప్రకృతిని పరిరక్షించాల్సిన

బాధ్యత ప్రతి ఒక్కరిదని ఇందుకు అనుగుణంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయించి పచ్చదనాన్ని పెంచామన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని వడిసిపట్టినట్లయితే భూగర్భ జలాలు అడుగంటవన్నారు. అనంతరం కోల రవీందర్ ముదిరాజును వారు ఘనంగా శాలువాతో సత్కరించారు.

# జీవన్ రెడ్డి గెలుపుకోసం

ఇంటింటి విస్తృత ప్రచారం



జగిత్యాల మే 7( వుదయం ప్రతినిధి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిజామాబాద్ ఎంపీగా గెలిపించాలని మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు చిలుకవాడలో నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఓటర్లకు కాంగ్రెస్ కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వివరిస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలోజగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డబ్బు లక్ష్మారెడ్డి, నాయకులు ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, గౌతంరెడ్డి, అమర్,యాళ్ల భాస్కర్ రెడ్డి, బండారి విజయ్ కుమార్, సామ రాజేశ్వర్ రెడ్డి, ఆర్షకోట రాజగోపాల్ రావు,ఎడమల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



వెల్దండ (వుద యం ప్రతినిధి) బారాస ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం టిఆర్ఎస్ నేత రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండల పరిధిలోని బర్కత్ పల్లి, నారాయణపూర్ గ్రామాలలో కార్యకర్తలతో కలిసి నిమ్మలంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు మాజీ ఐపీఎస్ అధికారి విద్యావేత్త ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్ కు అండగా నిలవాలని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బారా సా పార్టీ దక్కించుకుంటుందని ఈనెల 13 వరకు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు ప్రచార భాగంలో నాయకులు పుట్టారామిరెడ్డి, చల్ల మధుసూదన్ రెడ్డి,, నరసింహ ముదిరాజ్,, అంజి నాయక్,, భీమయ్య గౌడ్, యాదయ్య, సత్యం, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్ కు కాన్పు కోసం వస్తే కడుపు కోత



గద్వాల మే 7 (వుదయం ప్రతినిధి)కాన్పు కోసం వస్తే కడుపు కోత మిగిల్చారని వైద్య సేవల్లో నిర్లక్ష్యంతోనే తన బిడ్డ మృతిచెందాడని ఓ తండ్రి కన్నీరుమున్నీరుగా విలపించారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఘటన

చోటు చేసుకుంది. బాధితులు వీరేష్ తెలిపిన వివరాల ప్రకారం గట్టు మండలం బోయలగూడెం కు చెందిన సుజాతకు పురిటి నొప్పులు రాగ మూడో కాన్పు కోసం గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో అడ్మిట్ చేశారు. అక్కడి వైద్యుల సూచన మేరకు గత వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు. ఇక్కడ వైద్య పరీక్షల అనంతరం తిరిగి గట్టు పిహెచ్ సి కి వెళ్లారు. సోమవారం పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పురిటి నొప్పుల బాధపడుతున్న గర్భిణిని జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. స్కానింగ్ కోసం ఓ ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ రెఫర్ చేశారు. స్కానింగ్ అనంతరం కాన్పు కోసం థియేటర్ లోకి తీసుకెళ్లగా కొద్ది సేపటికి బాబు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పురిటినొప్పులతో బాధపడుతున్న తన భార్యను జిల్లా ఆసుపత్రికి తీసుకరాగ సుమారు 2 గంటల పాటు వైద్యులు ఎవరు పట్టించు కోలేదని, నొప్పులు భరించలేక మొత్తుకుంటున్నా సిబ్బంది పట్టించుకోలేదని, కాళ్లా వేళ్లాపడినా ఏం చేయాలో మాకు తెలుసులే అంటూ చీదరించుకున్నారని బాధితులు ఆరోపించారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పసికందు మృతిచెందాడని, విచారణ జరిపి వైద్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆరోపించారు.వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేవిషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి కడుపులో చిన్నారి మృతి చెందారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రైవేటు ఆసుపత్రిలలో వైద్యం చేయడానికి ఆసక్తి చూపెడుతున్నారని, నిరుపేదల ప్రాణాలను గాలిలో వదిలేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ ను వివరణ కోరగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# మాదిగ ఉపకులాల ప్రజా ఆశీర్వాద సభ

### ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి ఎల్. మురుగన్మందకృష్ణ మాదిగ
### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అలంపూర్ మే 7(వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు పార్లమెంట్

నియోజకవర్గ స్థాయి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజా ఆశీర్వాద సభ కు మంగళవారం ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ఎల్. మురుగన్. మందకృష్ణ మాదిగ, నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ బిజెపి పార్టీ నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ కి ఓటు వేయాలని సూచించారు. నరేంద్ర మోడీ ని మూడవ సారి ప్రధాని గా చెయ్యాలి అని పిలుపునిచ్చారు. బిజెపి దేశంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు జలగరి అశోక్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు వరం లాంటిది...

### -మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది...
### -రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి...
### -ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) బీర్పూర్ మండల కొలువాయి కండ్లపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి బిజెపి కాంగ్రెస్ పార్టీ లు ఇచ్చిన తప్పుడు హామీలను పథకాలను ఎండగడుతూ ఉపాధి హామీ కూలీలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బాజీ గోవర్ధన్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అన్నారు బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగలా మారిందన్నారు రైతును రాజును చేయటం కెసిఆర్ లక్ష్యమని రైతుల బాగు కోసమేమిషన్ కాకతీయ కాళేశ్వరం చెక్ డ్యాం నిర్మాణం 24 గంటల కరెంటు రైతు బందు రైతు భీమా కార్యక్రమాలు చేపట్టారన్నారు 24 గంటల కరెంటు తో రాష్ట్రంలో రాత్రిళ్ళు పొలాల వద్దకు టార్చ్ లైటు తో వెళ్ళే గోస తీరిందని మెడికల్ కాలేజి మాతా శిశు ఆసుపత్రి ఏర్పాటు తో పేద ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన సన్న బియ్యంతో బొజనం అందజేయడం జరుగుతుందన్నారు కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు వరం లాంటిదన్నారు హామీ ఇవ్వని అనేక హామీలు ప్రజల బాగు కోసం ప్రజలు అడగక ముందే కెసిఆర్ అమలు చేశారనీ గుర్తు చేశారు మోస పూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె నెక్కిందని ఆరు గ్యారంటీ లతో ప్రజలను మోసం చేశారన్నారు ఉపాధి కూలీలకు 150 రోజుల పని దినాలు రోజుకి 350 కూలీ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది గ్రామాలకు వస్తె వారిని ప్రశ్నించాలన్నారు ఆలోచన చేసి ఓటు వేయండి.. ఆగం కావద్దు.. రైతులకు మహిళలకు ఎవరు ఏం చేశారో ఆలోచన చేయాలి చర్చ జరగాలన్నారు డిల్లి లో బిఆర్ఎస్ ఎంపి లు ఉంటే తెలంగాణ నిదులు హక్కుల కోసం కొట్లాడతారన్నారు ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజీ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని



కోరారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ వివిధ హొదాల పదాధికారులు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆట మొదలైంది లో పార్ట్ 3....

### బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ లోకి



నారాయణపేట జిల్లా మే07(వుదయం ప్రతినిధి)వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు నారాయణపేట బి. ఆర్. ఎస్ పరిస్థితి ఏమిటి అని ఆట మొదలైంది అనే శీర్షిక వుదయం పత్రికలో

ఏప్రిల్ 12వ తేదీ నాడు ప్రచురితం అయ్యింది. ఇందులో భాగంగానే నారాయణపేట మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్లు 2వ వార్డు జొన్నల అనిత సుభాష్ , 12వ వార్డు వర లక్ష్మీ కార్తీక్ ,13వ వార్డు బస్సపురం నారాయణమ్మ వెంకట్రాములు ,

15వ వార్డు బండి రాజేశ్వరి శివరాం రెడ్డి వారి అనుచరులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి వీరికి కాంగ్రెస్ పార్టీ లోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి, నారాయణపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరి నారాయణ్ బట్టడ్, సరాఫ్ నాగరాజు,జయంత్ రెడ్డి

# రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్రావును గెలిపించాలి...

### అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...
### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆది శ్రీనివాస్ కు తనకు కిరీటం తొడిగి రైతు నాగలి బహుకరించి సన్మానించారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలుపరుస్తూ ప్రజలకు మరింత చేరువైందన్నారు బిఆర్ఎస్ బిజెపి తప్పుడు మాటలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు ప్రజలు తెలివైన వారిని ఇక నమ్మే పరిస్థితిలో లేరన్నారు బిజెపి నేతలు రాముని పేరు చెప్పి ఓట్లు అడగడం సిగ్గుచేటని దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి అన్నారు శ్రీరాముని అక్షింతలు అంటూ ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలను బిజెపి పక్కదో పట్టించారన్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికలు ముగిశాక అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందేలా కృషి చేస్తామన్నారు కులం మతం పేరుతో బిజెపి ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు

ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తొట్ల అంజయ్య మాజీ సర్పంచ్ బైర మల్లేశం ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజా ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మహేష్ వేముల కృష్ణ జక్కుల రాజారాం కుంట రెడ్డి రెబ్బాస్ శంకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిని గెలిపించి నరేంద్ర మోదీ నాయకత్వని బలపర్చండి...

### : కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు

కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రణీత్ ప్రణవ్ యాంటీలియా, రెయిన్బో కాలనీ, కె అర్ సి అర్ కాలనీ లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి నవభారత నిర్మాత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 71 బూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, 72 బూత్ ప్రెసిడెంట్ విజ్ఞాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, వంశీ కిరణ్, భారతి, బాబురావు,



శ్రీకాంత్, రాజన్, నాగేశ్వరరావు, సతీష్, అబ్బరాజు, రమణ, ప్రసాద్, జనార్ధన్, అశోక్ చౌదరి, శ్రీనివాస్, ప్రవీణ, కుమార్, సురేంద్ర, డివికె రాజు, ప్రసాద్, శివారెడ్డి, సుందర్, రమేష్, రమ్య, గాయత్రి, లక్ష్మీ, పార్వతి, శాంతా, గోపినేడు, సమీరా, అపర్ణ, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి కి శాలువా తో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మురళి నాయక్.బలరాం నాయక్.

బయ్యారం (వుదయం ప్రతినిధి)మే 7.మహబూబాబాద్ డిసిసి కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



భూక్య ప్రవీణ్ నాయక్ తో పాటు నియోజకవర్గానికి సంబందించిన నేతలు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో రేచిని ఎస్సి కాలనీ



బెల్లంపల్లి, మే07 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం రేచిని పంచాయతీ లోని ఎస్సి కాలనీ రేచిని వెళ్లేటప్పుడు ప్రధాన రహదారికి ప్రక్కన ఉంటుంది ఈ కాలనీ లో పది కుటుంబాలు నివాసిస్తున్నాయి కాలనీ ఏర్పడి 30 ఏళ్ళు అవుతున్న కనీసం సిసి రోడ్డు,మురికి కాలువలు లేదంటే దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు ఎంత వెనకబడిందో ఉన్నది ఒకటే చేతి పంపు ఇది కూడా కొట్టంగా కొట్టంగా నీరు వస్తుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు లేకపోవడంతో చిన్న పాటి వర్షానికే బురదమయం అవుతుందని ఎస్సి కాలనీ అనే అధికారులు, ప్రజా ప్రతినిధులు మాపై వివక్ష చుపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనిలో మౌలీక సదుపాయాలు కల్పించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలో గులాబీ జెండా ఎగరాలి...

### : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల మధుసూదన్ తో కలిసి బి అర్ ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈశ్వర్ విల్లాస్ లో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని, బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ యువకులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కె హెచ్ అర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు...



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్

మున్నూరు కాపు సంఘం వారు 200 మంది ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా స్టేట్ మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రటరీ కొడారి వెంకటేష్ పటేల్, 2వ డివిజన్ కార్పొరేషన్ చిట్ల దివాకర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరును అధిక మెజారిటీ తో గెలిపించాలి



సాగర్ నియోజకవర్గం మే 7(,వుదయం ప్రతినిధి ) అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎం .పి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ మున్సిపాలిటీ ప్రధాన వీధులలో అయన ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఇట్టి ప్రచారం లో కాంగ్రెస్ నాయకులు వెంపటి శ్రీనివాస్, ముజ్జా శ్రీహరి,కాకునూరి చిన్న నారాయణ కొంగరి రమణయ్య, చిందే లక్ష్మణ్ రావు,చేరుపల్లి ముత్యాలు, ముజ్జా శివరామయ్య, కాలే మస్తాన్ రావు, షేక్ బాబుద్దీన్, , కాలే మాలకొండయ్య, ముజ్జా నారాయణ,చౌదరి శ్రీను,కుమ్మరి కుంట మని, కొక శ్రీను, సి.పి. ఎం నుండి కత్తి శ్రీనివాస్ రెడ్డి, అవుత సైదులు, బషీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ లో లోపాలు లేకుండా చూసుకోవాలి




మహబూబాబాద్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ శ్రీ రితిక్ రాజ్కొత్తగూడ మే 07(వుదయం ప్రతినిధి ):మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని మహబూబాబాద్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ శ్రీ రితిక్ రాజ్ పేర్కొన్నారు.మండలంలోనీ పలు సమస్యత్మకా పోలింగ్ కేంద్రాలను మహబూబాబాద్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ శ్రీ రితిక్ రాజ్ ఐఏఎస్, చిత్రా మిశ్రా ఐటిడిఏ పిఓ, ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు.రాబోయే పార్లమెంటు ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని సమస్యత్మకమైనటువంటి మరియు షాడో పోలీస్ స్టేషన్స్ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా చిన్నచిన్న మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ములుగు డిఎస్పి రవీందర్ ,గూడూరు సిఐ కె బాబు రావు , కొత్తగూడ తహసీల్దార్ రమాదేవి, గద్దెల రవీంద్ర ప్రసాద్ ఎంపీడీవో కొత్తగూడ ఎస్సై వి.దిలీప్ గంగారం ఎస్సై బి రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్ ఉచిత రేషన్ బియ్యం పట్టివేత

చింతలమానేపల్లి, మే 7 (వుదయం ప్రతినిధి) తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యంను మంగళవారం గూడెం మీదుగా మహారాష్ట్ర కు అక్రమంగా తరలిస్తుండడం టాస్క్ ఫోర్స్ అధికారులు గమనించి 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 5 మోటర్ సైకిల్, ఒక్కా ఆటో ను పట్టుకుని

5 గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన టాస్క్ ఫోర్స్ అధికారి సిఐ రాణా ప్రతాప్. కొందరు రేషన్ దందా దళారులు పేద ప్రజలకు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను రేషన్ షాపుల బయటి ఆవరణ వద్ద కాపులు కాస్తూ పోటీ పడుతూ మరి తక్కువ ధరలకు ఇష్టానుసారంగా కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలించి ఎక్కువ ధరలకు అమ్ముకుని కాసులు పోజేసుకుంటున్నారు. ఉచిత రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న



అధికారులు మాత్రం చూసి చూడనట్టే వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుస లాడుతున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయాలలో మోటారు సైకిల్, ఆటో లపై రేషన్ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా పక్కదారి పడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టే ఎందుకు వ్యవహరిస్తున్నారని, టాస్క్ ఫోర్స్ అధికారులు దళారులపై ఎన్నిసార్లు కేసులు నమోదు చేసిన రేషన్ దందా మాత్రం ఆగకపోవడంతో పలువురిలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ దందా దళారులు అధికారులకు ఎన్నిసార్లు పట్టుపడ్డ తహసిల్దార్ కు బైండోవర్ చేయకపోవడమే కారణమా, లేక అధికారులకు దళారులు ప్రతినెల ముడుపులు చెల్లించే రేషన్ దందా కొనసాగిస్తున్నారా అని గ్రామాలలో పలువురు అనుకోవడం చర్చనీయాంశంగామారింది.

# కేసీఆర్ రైతులకు శ్రీరామ రక్ష...

## జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత సురేష్... మాజీ మార్క్ ఫేడ్ చైర్మన్ లోక బాపురెడ్డి



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండల తాటిపెల్లి గ్రామంలోని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బంధులు తలెత్తకుండా కొనుగోలు చేయాల్సింది పోయి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మార్క్ ఫెడ్
మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ బస్సు యాత్ర వల్లే ప్రభుత్వం దిగొచ్చి కేసీఆర్ రైతుబంధు నిధులనే ఈ ప్రభుత్వం విడుదల చేసింది కాని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు భరోసా నిధులు కాదన్నారు రైతు బాంధావుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన కాలంలో రైతుల యొక్క సాధక బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టి నేరుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతుల నుంచి కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తానని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్త బోగస్ మాటలేనన్నారు రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ అని ఇచ్చిన ఏ హామీని నేరవర్చని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ (
పభుత్వమన్నారు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు నెలలు గడిచినా రుణమాఫీ కాలేదన్నారు రైతులు పండించిన వడ్లను సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు బాల ముకుందం రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్క రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు నాడెం రత్నమాల శంకర్ నారాయణ నాయకులు గంగా రెడ్డి గిరీష్ అంజన్న గణేష్ అభి రాజు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కుమార్ కి మద్దతు తెలిపిన తాజా మాజీ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి

కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం బండి సంజయ్ ని కలిసిన సిరికొండ గ్రామ మాజీ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి రైతులు ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని గెలిపించుట కొరకు బండి సంజయ్ కుమార్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేస్తున్నాననీ రైతు బిడ్డగా రైతుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టిన బండి సంజయ్ కుమార్ మళ్లీ పార్లమెంట్ సభ్యునిగా గెలిపించుట కొరకు రైతులుగా మా వంతు సహకారం మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందని



బండి సంజయ్ కుమార్ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి గతంలో రైతుల కొరకు అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేసి వారి గెలుపు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు నాతో పాటు గ్రామ రైతులు గాండ్ల రమేష్ గాండ్ల శ్రీనివాస్ ఆరేల్లి శ్రీనివాస్ రాచకొండ నవదీప్ రాధారపు భరత్ కే అరుణ్ తో పాటు అందరి రైతులను ఏకం చేసి వారి గెలుపుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ గాండ్ల వీణస్వామి గాండ్ల రమేష్ గాండ్ల శ్రీనివాస్ ఆరేళ్ల శ్రీనివాస్ రాచకొండ నవదీప్ రాధారపు భరత్ కే అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలం

-గల్ఫ్,ఎన్నారై పాలసీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి..
-నిబద్ధత చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి
-పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలి
-తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి.నరేష్ రెడ్డి



ధర్మపురి మే 07(వుదయం విలేకరి):బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫల మయ్యాయని,గల్ఫ్,ఎన్నారై పాలసీ ఏర్పా టుపై స్పష్టమైన ప్రకటన చేసి నిబద్ధత చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి అని,పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారి టీతో గెలిపించాలని తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి.నరేష్ రెడ్డి కోరారు. మంగ ళవారం ధర్మపురిలోనీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోటీపీసీసీ ఎన్నారై సెల్ ఇంటర్నే షనల్ కన్వీనర్ మంద.భీం రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగంటి.హరీష్,మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ ల తో కలిసిపాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు, గల్ఫ్ రిటనీలు వేసే ప్రశ్నలకు బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు జవాబు చెప్పే పరిస్థితిలో లేరని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు.గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపును కాంగ్రెస్ పార్టీ వేములవాడలో ప్రారంభించింది. ఈనెల 16న హైదరాబాద్ లో జరిగిన గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సీఎం ఏ.రేవంత్ రెడ్డి గల్ఫ్ బోర్డు ఏర్పాటు,సమగ్ర ఎన్నారై పాలసీ రూపకల్పన గురించి స్పష్టమైన ప్రకటన చేసి తన నిబద్ధత చాటుకున్నారు.ప్రవాసి భారతీయ బీమా యోజన ద్వారా రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమాలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.హైదరాబాద్ లో సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్లు (దౌత్య కార్యాలయాలు) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదని,ప్రధాన మంత్రి హెూదాలో మోదీ సౌదీ అరేబియా, యూఏఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో చాలా సార్లు పర్యటించి,భారత్ - గల్ఫ్ దేశాల మధ్య చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ. గల్ఫ్ వలస కార్మికుల సామాజిక భద్రత, సంక్షేమం గురించి పెద్దగా పట్టించుకోలేదన్నారు. కరోనా కష్టకాలంలో గల్ఫ్ తదితర దేశాల నుంచి భారత్ కు వాపస్ వచ్చిన ప్రయాణీకుల నుంచి వందే భారత్ ఫ్లయిట్స్ లలో రెండింతలు, చార్టర్డ్ ఫ్లయిట్స్ లలో మూడింతలు విమాన ఛార్జీలు వసూలు చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రవాసి కార్మికులను దోచుకున్నది. విమాన చార్జీల పేరుతో గల్ఫ్ కార్మికులను దోచుకున్న బీజేపీ మోదీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో గల్ఫ్ కార్మిక కుటుంబాలు బుద్ధి చెబుతారన్నారు.గల్ఫ్ దేశాలలో ఉన్న వలస కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం స్వయంగా రావడం వీలుకాదు. గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం ఎన్నారైలకు ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం - ఆన్ లైన్ ఓటింగ్ ఓటింగ్ సౌకర్యం కల్పించలేకపో యిందని,వారు 'ఆబ్సెంటీ ఓటర్స్' గా మిగిలిపోతున్నారు. కానీ వారి కుటుంబ సభ్యుల ద్వారా 'రిమోట్ ఇంఫ్లూయెన్స్' తో ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నారు.మోదీకి ఎన్నారైలు అంటే ఏదో తెలియని భయం పట్టుకుంది. అందుకే ఆన్ లైన్ ఓటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయలేకపోయాడు. ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది ప్రవాస భారతీయులు నివసిస్తు న్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు 2023లో 125 బిలియన్ యుఎస్ డాలర్లు (10 లక్షల 25 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారకాన్ని భారత్ కు పంపారు. ఇందులో సగానికి పైగా గల్ఫ్ దేశాల నుంచే లభిస్తున్నది. దేశానికి ఆర్థిక జవాన్లుగా పనిచేస్తున్న ప్రవాసులకు కేంద్రం అన్యాయం చేస్తోందని అభిప్రాయం బలంగా నాటుకుపోయింది. ఈ కార్యక్రమం లో అసెట్టి.శ్రీనివాస్, ఒజ్జల.లక్ష్మణ్, అప్పం.తిరుపతి,వేముల. శ్రీకాంత్, వడ్డేటి.రాజన్న,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే దేశ అభివృద్ధి...

## ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపులో భాగస్వాములు అవ్వాలి..

జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల రూరల్ మండల్ గుట్రాజ్ పల్లి గుల్లపేట్ తాటిపెల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ సబ్ కాసాత్ సబ్ కా వికాస్ అక్షరాల ఆచరణలో చూపెడుతున్న ప్రధాని మోడీ భారతీయులందరికీ జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు పదేళ్ల క్రితం వరకు సర్వం అవినీతిమయం అపప్రద మూటగట్టుకున్న భారతదేశాన్ని నేడు అవినీతి రహితంగా మార్చిన ఘనత నరేంద్ర మోదీదేనని అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అటు ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది మోడీ పాలనలో భారత కీర్తి పతాకం హిమాలయ శిఖరాలను దాటి చంద్రమండలాన్ని చేరింది చంద్రుడి దక్షిణ ధ్రువం పై అడుగుడిన తొలి దేశంగా భారత్ ఘనత వహించింది వ్యవసాయ రంగం నుంచి నానో టెక్నాలజీ వరకు మహిళా సాధికారత నుంచి మౌలిక వసతుల వరకు గ్రామీణం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో భారతదేశం ప్రగతి పథం పై దూసుకెళ్తుంది కేంద్రం ప్రభుత్వం పథకాలు కార్యక్రమాలు మౌలిక వసతుల నిర్మాణం నగదు బదిలీ ద్వారా గత 10 ఏళ్లలో 10 లక్షల రూపాయలు కోట్లు తెలంగాణకు పంపిణీ



చేసిన మోడీ ప్రభుత్వం పసుపు బోర్డు ప్రకటనతో నిజామాబాద్ పార్లమెంట్ పసుపు రైతుల చిరకాల స్వప్నం నెరవేర్చిన ఘనత ఎంపీ అభ్యర్థి అరవింద్ కే దక్కుతుంది కాబట్టి ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది ఈకార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల బిజెపి అధ్యక్షులు నాలువల తిరుపతి జిల్లా కార్యదర్శి బొడ్డు గంగన్న జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇట్నేని రమేష్ ఎంపిటిసి పుదరి శ్రీనివాస్ ధర్మేంద్ర చారి గుర్రాల తిరుపతిరెడ్డి మహేందర్ రెడ్డి కిషోర్ కుమార్ వంగల వెంకట్ రెడ్డి సొప్పరి రాజేందర్ బుయ్యని రాజేందర్ బక్క శెట్టి నాగరాజు బిజెపి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## అదనపు కలెక్టర్ పి.రాంబాబు



జగిత్యాల మే 7 ( వుదయం ప్రతినిధి):నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం రోజున జగిత్యాల జిల్లా లోని జగిత్యాల రూరల్, మేడిపల్లి, కోరుట్ల మండలం లోని చల్ గల్, కట్లకుంట, మోహన్ రావు పేట లో వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వాతావరణ మార్పు దృశ్య రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ మరియు ఏపీఎం, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

# ఊరుకొండ మండలంలో బీఎస్పీ పార్టీకి భారీ షాక్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారులి



ఊరుకొండ న్యూస్ మే 7 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామానికి చెందిన బి ఎస్ పి పార్టీ నాయకులు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఎమ్మెల్యే చేతుల మీదగా సాధారణంగా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు

జంగిటి ఆంజనేయులు %దీూా% మండల కోశాధికారి
మొండేళ్ల ఆంజనేయులు గ్రామ అధ్యక్షులు
ఎడ్ల మల్లేష్ గ్రామ సోషల్ మీడియా %దీూా% నాయకులు.. పోలే ఆంజనేయులు, ఎడ్ల ప్రశాంత్, కొండేటి భాస్కర్,,
టిఆర్ఎస్ పార్టీ నుంచి శ్రీశైలం. సాలె జంగయ్య మంగలి అశోక్ఈ కార్యక్రమంలో
నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సమీ. ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి పాలకమండలి సభ్యులు. మనోహర్ రెడ్డి. నర్సిరెడ్డి. అశోక్.రాజేష్.పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మల్లికార్జున్ ను సన్మానించిన ఎంపీపీ శ్రీనివాసులు...

అచ్చంపేట 2024 మే07 (వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా... అమ్రాబాద్ మండలం మాధవన్ పల్లి గ్రామానికి చెందిన కుంద మల్లికార్జున్ రాష్ట్ర ప్రభుత్వం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఎంపీపీ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం కుందా మల్లికార్జున్ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవలందించినందుకు గుర్తింపుగా రాష్ట్ర పదవి మల్లికార్జున్ కు



దక్కిందని ఇలా ఎన్నో ఉన్నత పదవులు కాంగ్రెస్ పార్టీలో అధిరోహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.

# యూత్ కాంగ్రెస్ నేతలు ఇంటి ఇంటికి తిరిగి 5 న్యాయ పథకాలు వివరించాలి...డాక్టర్ మల్లు సిద్ధార్థ



అచ్చంపేట 2024 మే07 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త ఇంటి ఇంటికి తిరిగి 5 న్యాయ పథకాల గురుంచి వివరించి ఓటు అడగాలి అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తనయుడు డాక్టర్ మల్లు సిద్ధార్థ్ అన్నారు. మంగళవారం రోజు అచ్చంపేట లో ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం లో పార్లమెంట్ ఎన్నికల లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపిస్తే దేశం లో రాహూల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడు అని అన్నారు.బీజేపీ, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని మతాలతో రెచ్చగొడుతూ ఓట్లు అడగడం సిగ్గు చేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, అసెంబ్లి ప్రెసిడెంటు శ్రీనివాస్ రాథోడ్, రేణయ్య, ఖాదర్, కృష్ణ, మహేష్, ఖైరత్, అనీల్, కళీల్,శ్రీనివాస్, దశరథ్ ,మహేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టు రాము మృతి పట్ల సంతాపం



నాగర్ కర్నూల్ మే 07(వుదయం ప్రతినిధి)అనారోగ్యంతో మృతి చెందిన నాగర్ కర్నూల్ జర్నలిస్టు రాసాల రాము అకాల మృతి పట్ల నాగర్ కర్నూల్ జర్నలిస్టులు సంతాపం తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సంతాప సభలో జర్నలిస్టు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాము వివిధ పత్రికల్లో నిస్వార్థంగా సేవలు అందించారని తెలిపారు. రాము అకాల మరణం జర్నలిస్టులకు తీరని లోటని జర్నలిస్టులు వెల్లడించారు. రాము మృతితో అనాధలైన కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన న్యాయం జరిగేలాగా ప్రయత్నిస్తామని జర్నలిస్ట్ నాయకులు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, కేఎస్ సురేష్, రామ్ లక్ష్మణ్,ఖానాపురం ప్రదీప్, ఎం.డి.దర్వేష్, కొండ కింది మాధవరెడ్డి, బాలస్వామి, వివిధ మాధ్యమాల జర్నలిస్టులు సహదేవుడు, సైదులు, వసీం, రియాజ్, రామకృష్ణ, వెంకట్, సుధాకర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ వర్గం.

తిరుపతి జిల్లా, చంద్రగిరి,యర్రావారిపాళెం, మే 08(వుదయం ప్రతినిధి): మండలంలోని బోడేవాండ్లపల్లి పంచాయితీలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు జోరందుకున్నాయి. తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బి కృష్ణమ్మ, బీవీ రెడ్డి, కృష్ణయ్య, హరినాథ్ నాయుడు, సురేంద్ర, ప్రసాద్, భాను ప్రకాష్, రామచంద్రలు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అధికారాన్ని దూరం చేయడం, నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే తన



గుప్పిట్లో పెట్టుకోవడం, కుటుంబ పాలన సాగించడం వంటి కారణాలతో ఆ పార్టీ నేతలు టీడీపీలోకి వలస వస్తున్నారని పులివర్తి నాని అన్నారు. తెలుగుదేశం పార్టీలోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. పార్టీలోకి వస్తున్న వారందరికీ అండగా ఉంటానని, ప్రతి ఒక్కరికి సమచితస్థానం కల్పిస్తానని పులివర్తి నాని భరోసా ఇచ్చారు.

# దేశాన్ని పాలించే శక్తి బీజేపీకే ఉంది



బెల్లంపల్లి, మే7 (వుదయం ప్రతినిధి)దేశాన్ని పాలించే శక్తి ఒక బీజేపీకి మాత్రమే ఉందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ధూడపాక భారత్ అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలోని కిష్టంపేట118 పోలింగ్ భూత్ అధ్యక్షుడు ఎముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో

నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం వివరిస్తూ ఇంటి ఇంటికి కరపత్రం ద్వారా ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్తించారు. ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్, మండల ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిలువరి శేషగిరి, సిద్దం మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, అరికెల శంకర్ మరియు బూత్ నాయకులు గోగర్ల సతీష్, జాడి ప్రశాంత్, సాయి వర్ధన్, సంజీవ్, కౌశిక్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలి.

### కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి

సాగర్ నియోజకవర్గం మే 7 (వుదయం ప్రతినిధి ) హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు.రఘువీర్ గెలుపు కోరుతూ పట్టణంలో ప్రచారం నిర్వహించారు ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ కి ఓటు వేయాలని 12వ వార్డులో ప్రజలను కార్యకర్తల ను అయన కోరారు జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరెడ్డి,



ఆవుత సైదులు, ధనమ్మ, చల్లా మట్టా రెడ్డి, గోపిశెట్టి సైదులు, వెంకన్న, షకిల్,ఎడ్ల సోమయ్య, నాగిరెడ్డి, రఫీ, వసంత కుమార్, చంద్రయ్య,సురభి నరేందర్, శీను, అనిల్, రాము, సునీల్, కోటేష్, తది తరులు ఉన్నారు.

# జీవన్ రెడ్డి అఖండ విజయానికి సహకరించాలి...

### ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉపాధి హామీ కూలీలందరూ

వారి కుటుంబ సభ్యులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు మంగళవారం కోరుట్ల నియోజకవర్గంలోని జోగిన్ పల్లి మోహన్ రావు పేట గ్రామాలలో ఉపాధి

హామీ కూలీలను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ ఎంపీటీసీ సభ్యులు కారుకూరి నర్సయ్య మాజీ

ఎంపీటీసీ సభ్యులు ఆసిరెడ్డి రాజేశం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు బిట్కు సహదేవ్ కిషన్ రావు బల్వంత్ రెడ్డి నారాయణ రెడ్డి హరీష్ గంగాధర్ సరికల నరేష్ మల్లారెడ్డి రాజన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు

# గంభీర్ పూర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్ పూర్ లో కరీంనగర్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను ఈ నెల 13వ తేదిన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు



వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి కథలాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు జవ్వాజి రేవతి గణేష్ మాజీ సర్పంచ్ పోతు సింధూజ– రాజశేఖర్ మాజీ ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్ శీలం మోహన్ రెడ్డి కాల్వ సత్యనారాయణ ఎండి సత్తార్ బాయ్ శీలం రమేష్ రెడ్డి గొల్లమాడ గణేష్ చెక్కపల్లి గంగాధర్ గొల్లమాడ నడిపి గంగారెడ్డి చీర్లవంచ పెద్ద రవి తొర్తి దేవేందర్ రంగు తిరుపతి జవ్వాజి లచ్చన్న చీర్లవంచ చిన్న రవి గొల్లమాడ గంగాధర్ జలంధర్ శ్రీనివాస్ రాజు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని



నారాయణఖేడ్ ,మే 07(వుదయం ప్రతినిధి): ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న శాసన సబ్యూలు శ్రీ డాక్టర్ సంజీవ్ రెడ్డిలి మనూర్ మండలం లోని ఎల్గోయి , ఆత్మీయల్ , NG హొక్రాన్ , తొర్నల్ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా గౌరవ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిలి గారు మరియ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాకేష్ కుమార్ షేట్కార్గారు ప్రచారంలో భాగంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గెలిచిన 4 నెలల్లో నే హామీ ఇచ్చిన 6 గ్యారంటీల్లో 5 గ్యారెంటీ లు అమలు చేసాం అని 6 వ గ్యారెంటీ అయిన రైతు రుణమాఫీ ఈ ఆగస్టు 15 నా చేస్తాం అని గౌరవ ముఖ్యమంత్రి మాట ఇచ్చారని తెలిపారు నన్ను ఎలా అయితే నమ్మకంతో గెలిపించారో అలాగే మన పార్లమెంట్ అభ్యర్థి శ్రీ సురేష్ కుమార్ షేట్కార్ గారిని గెలిపించి పార్లమెంట్ కి పంపుదామని అన్నారు ప్రచార కార్యక్రమంలో మండల మరియు గ్రామ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరు చేయండి...బి

### రైతుబంధు నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు.

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డిలి

ములుగు, మే 7 టవు దయం ప్రతినిధి ఊసార్వత్రిక ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు వ్యవసాయ ఉపకరణాలను మంజూరు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు మిర్చి రైతుల కోసం ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంగపేట మండల కేంద్రానికి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో జమ



చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు వ్యవసాయ రంగం మరియు అనుబంధ రంగాలలో వ్యవసాయంత్ర పరికరాలకు మరియు ఉపకరణాలకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించారని అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వివిధ పథకాల కింద రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు పలు పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాలకు మందుల పిచికారి నిమిత్తం డ్రోన్ లను తొంబై శాతం రాయితీపై వీలైనన్ని ఎక్కువగా మంజూరు చేయాలని పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని సాంబశివరెడ్డి కోరారు వచ్చే వర్షాకాలం సీజన్ నుండి ఆ దిశగా ప్రయత్నం చేస్తామని సీతక్క సాంబశివరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొనగా సాంబశివరెడ్డి వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు ఉన్నారు

# కోరుట్ల పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని మంగళవారం వివిధ వార్డుల్లో పర్యటించి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదిన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు దంపతులు నాయకులు సంఘ లింగం మ్యాకల నర్సయ్య శశి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యం

యాదాద్రి భువనగిరి / రాజాపేట, మే వుదయం ప్రతినిధి : రాజాపేట మండలంలో మంగళవారం సాయంత్రం ఆకస్మిక ఈదురుగాలుల భారీ వర్షంతో రాజపేట మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం కువ్వలు తడిసి ముద్దయిపోయాయి. సుమారు గంటకు పైగా ఈదురు గాలుల ఉరుములో మెరుపులతో కూడిన వర్షం భారీగా పడడంతో రైతులు ఆరుగాలం శ్రమించి



పండించిన వరి ధాన్యం కుప్పలు నీటిలో తేలాడాయి. అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లను కొందరు రైతులు ధాన్యం కుప్పలపై వేయగా మరికొందరు రైతులు కళ్ళముందే తడిసిపోతున్న ధాన్యాన్ని చూసి ఆందోళన చెందారు. మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అన్ని కేంద్రాలలో పరిస్థితి ఇలాగే ఉంది. ఈ విషయంపై రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# భువనగిరి లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : భువనగిరి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవతరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించింది. 10 జీపీఏ సాధించిన మాదిరెడ్డి రిత్విక మరియు 9.8

జీపీఏ సాధించిన , విద్యార్థులను అభినందించారు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు పాఠశాల కరస్పాండెంట్ రఘు అఖిల. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిరెడ్డి రిత్వీక రెడ్డి 10 %ఊూ% సాదించగా 17 మంది విద్యార్థులు 9 పైగా %ఊూ% సాధించడం గమనార్హం.

దాదావు గా 50% పైన విద్యార్థులు 9 పైగా %ఊూ% సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలను

నిరూపిస్తుంది అని, పాఠశాలలో అడ్మిషన్లు

ప్రారంభమయ్యాయి అని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల పేర్కొన్నారు.

# మోటాకొండూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్ -

### ప్రభుత్వ విప్ బిర్లా సమక్షంలో వైఎస్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన - నాంచారిపేట బిఆర్ఎస్ తాజ మాజీ సర్పంచ్ పైళ్ల వినోద సుధాకర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మే వుదయం ప్రతినిధి : మోటకొండూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది మండలం లోని నాంచారిపేట గ్రామ బిఆర్ ఎస్ మాజీ సర్పంచ్ పైళ్ల వినోద సుధాకర్ రెడ్డి యాదగిరి గుట్ట లోని బిర్లా నివాసంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బచ్చే శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైళ్ళ జంగారెడ్డి మరియు 100 మంది నీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బిర్లా ఐలయ్య సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ శర్మ పంతులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి మల్లేష్ గంగాపురం, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షులు ఎలిమినేటి జంగా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పైళ్ల సుదర్శన్ రెడ్డి, పైళ్ల లింగ రెడ్డి, కల్లూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎంపల్ల ఎల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పైళ్ల ప్రసన్న కుమార్ రెడ్డి,వెంకన్న, గిరి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ఏకు సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, మహేష్ రెడ్డి, నర్సింగ్, అజ్గర్ సాయి శ్రీధర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా యామాపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో నేను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలిచానని నన్ను గెలిపించిన మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులకు ఇప్పటికీ రైతుబంధు సాయం సరిగా అందడం లేదని ఎక్కడా చూసిన కాంగ్రెస్ పార్టీ వాళ్లు అరాచకాలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## అనుపమ మళ్ళీ లాక్‌డౌన్ అంటోంది?



హీరోయిన్ కెరీర్ గ్రాఫ్ పెరగాలంటే రూల్స్ ని బ్రేక్ చేయాలి. కొత్త కథలతో గ్లామర్ కిక్ ఇవ్వాలి. అప్పుడే క్రేజీ ఆఫర్స్ తలుపు తడతాయి. అదే పాయింట్ ని క్యాచ్ చేసిన అనుపమ గ్లామర్ షో కి గేట్లు తెరిచి, ట్రోల్స్ కి గురైంది. అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో మొన్నటి వరకు పద్దతైన పాత్రలు చేసి టిల్లు స్క్వేర్ తో గ్లామర్ డాల్ గా మారిపోయింది. సినిమాలో ఆమె అందరినీ ఆశ్చర్యపరిచింది. అనుపమ ఇంత హాట్ గా ఉంటుందా అనే కామెంట్స్ వచ్చాయి. అయితే పక్కింటి అమ్మాయి తరహా పాత్రలు చేసి బోర్ కొట్టిందని, కమర్షియల్ మీటర్ లో నటనకు అవకాశం ఉన్న లిల్లి పాత్ర రావడంతో ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పినట్లు అనుపమ ముందే చెప్పింది. ఇక ఆ తరువాత ఆమె నుంచి పరదా అనే సినిమా అప్డేట్ రాగా అది చూసి కూడా జనం కాస్త ఎగ్జైట్ అయ్యారు. ఎందుకంటే ఆమె ఇలాంటి పాత్రలు ఎంచుకుంటుందని ఎవరూ ఊహించలేదు. ఇక ఇప్పుడు ఆమె లాక్ డౌన్ అనే మరో ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయింది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకి కొత్త డైరెక్టర్ జీవా డైరెక్షన్ చేస్తూ కథ అందించారు. టైటిల్ ను బట్టి చూస్తే నిజంగానే లాక్ డౌన్ నేపథ్యంలోనే సినిమా ఉంటుందని అర్థం అవుతోంది. ప్రతిష్టాత్మక లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. మరి చూడాలి ఓవరాల్ గా సినిమా ఎలా ఉంటుంది అనేది.

## ఓటీటీలో ఫ్యామిలీ స్టార్‌కు సూపర్ క్రేజ్

విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వచ్చిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఫ్యామిలీ స్టార్ గీత గోవిందం తర్వాత పరశురాం కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్ 5న గ్రాండ్‌గా తెలుగు, తమిళం భాషల్లో విడుదలైంది. ఈ చిత్రంలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ చిత్రం ఊహించని విధంగా ఫ్లాఫ్ టాక్ మూటగట్టుకుంది. మేకర్స్‌ను నిరాశపర్చిన ఫ్యామిలీ స్టార్ వారిలో జోష్ నింపే అప్‌డేట్‌తో వార్తల్లో నిలిచింది. ఫ్యామిలీ స్టార్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయని ఈ మూవీ ఓటీటీలో మాత్రం ఊహించని స్పందన రాబట్టుకుంటోంది. మూవీ చార్ట్స్‌లో ఫ్యామిలీ స్టార్ 10 రోజులుగా టాప్ ప్లేస్‌లో కొనసాగుతూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది. థియేటర్లలో డీలా పడిపోయిన ఫ్యామిలీ స్టార్ ఓటీటీలో అద్భుతమైన స్పందన రాబట్టుకోవడం చాలా మందిని సర్‌ప్రైజ్ చేస్తుండగా.. చిత్రయూనిట్‌లో మాత్రం జోష్ నింపుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్ అందించారు.

## యుద్ధం కొనసాగుతోంది..

సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ హిట్స్‌ను ఖాతాలో వేసుకుంటున్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ ఈ యంగ్ యాక్టర్ తొలిసారి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు 20గా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా చాలా రోజుల తర్వాత షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర అప్‌డేట్ అందించింది నిఖిల్ అండ్ మేకర్స్ టీం. స్వయంభు టీం.. ఒక పురాతన కాలం బ్యాక్‌డ్రాప్‌లో సాగే యుద్ధ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరిస్తోంది. 12 రోజులపాటు జరుగనున్న ఈ షెడ్యూల్‌ను రూ.8 కోట్ల భారీ బడ్జెట్‌తో షూట్ చేస్తున్నారు. నిఖిల్ యాక్షన్, స్టంట్స్‌తో సాగే ఈ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతుందని మేకర్స్ ట్వీట్ చేశారు. తాజా అప్‌డేట్‌తో సినిమా స్టన్నింగ్‌గా గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని అర్థమవుతోంది. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో వస్తోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు.



## మన్మథుడు బ్యూటీ రీ ఎంట్రీ?

అన్షు అంబానీ..ఈ భామ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు.. నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో ఈ భామ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తరువాత ప్రభాస్ తో రాఘవేంద్ర మూవీలో కూడా నటించింది. అప్పట్లో ఈ బ్యూటీ అందానికి యూత్ పిచ్చెక్కిపోయారు. ఆ తరువాత మిస్సమ్మలో గెస్ట్ రోల్ తో పాటు ఒక తమిళ సినిమా చేసింది. ఈ భామ చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. కానీ ఆ సినిమాలతోనే ఆమె సినీ ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేసింది. మళ్లీ ఎక్కడా కనిపించకుండా వెళ్ళిపోయింది. ఇప్పుడు మళ్లీ ఇరవై ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. అప్పుడు అంత సడెన్‌గా ఎందుకు సినిమాలను వదిలేయాల్సి వచ్చిందో కారణాలను కూడా వివరించింది. తాను ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. తన పూర్వీకులు భారతీయులేనని తనకు 16 ఏళ్లు ఉన్న సమయంలో ఇండియాకు వచ్చానని.. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చిందని చేసి మళ్ళీ అక్కడికి వెళ్లిపోయానని చెప్పుకొచ్చింది. ఇక ఇప్పుడు ఆమె రీఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి సందీప్ కిషన్ త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. హాస్య మూవీస్ బ్యానర్ మీద రాజేష్ దండ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం అన్షుకి దర్శకుడు కథ చెప్పినట్లుగా తెలుస్తోంది. కథ , తన పాత్ర నచ్చడంతో ఆమె సినిమాకి గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ఆమెకు తెలుగులో రీఎంట్రీ సినిమాగా నిలవబోతున్నట్లు చెబుతున్నారు. అయితే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా అగ్రిమెంట్లు అయ్యాకే ఆమె ఫైనల్ చేసినట్టు. చూడాలి మరి ఏమవుతుంది? అనేది.



# తెలంగాణలో మరో విడత ప్రచారం..

-మొదటి పేజి తరువాయి

దర్శించుకుంటారు. వేములవాడ బీజేపీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత.. వరంగల్ సభకు హాజరవుతారు. మే 8 నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలోని వేమువాడకు వస్తున్నారు. దీంతో.. అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భారత ప్రధానమంత్రి ఎప్పుడు వచ్చినా హైదరాబాద్ లేదా టూటైర్ నగరాల్లో పర్యటించి వెళ్లిపోతుంటారు. అలాంటిది చరిత్రలో మొదటిసారి తెలంగాణలోని ఓ ప్రముఖ శైవక్షేత్రానికి వస్తుండటం విశేషంగా చెప్పుకుంటున్నారు.

ప్రధాని మోదీ హైదరాబాద్ రాజ్ భవన్ లో ఈ రాత్రికి బస చేసి, రేపు ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకుంటారు. ఉదయం 8 గంటలకు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పర్యటనలో ఉదయం 8:30 గంటలకు మోదీ వేములవాడ శివారులోని బాలానగర్ దగ్గర ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా గుడి చెరువు ప్రాంగణంలోనే హెలిప్యాడ్ సిద్ధం చేశారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న తొలి ప్రధానిగా మోడీ రికార్డులకు ఎక్కనున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు వరంగల్ ప్రచార సభకు హాజరవుతారు. వరంగల్ సభ నుంచి హైదరాబాద్ కు చేరుకుని ఢిల్లీకి పయనమవుతారు. ఇక ఈ నెల 10వ తేదీన మళ్లీ తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. మహబూబ్ నగర్ లోని నారాయణ పేట్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.



**ఆంధ్రప్రదేశ్ పర్యటనకు ప్రధాని మోదీ**

అటు.. ఏపీలోనూ రెండు ప్రాంతాల్లో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. వరంగల్ సభ తర్వాత.. ప్రధాని మోదీ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని, అక్కడి నుంచి ఏపీకి వెళ్తారు. మధ్యాహ్నం 3గంటల 45నిమిషాలకు రాజంపేట బీజేపీ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత.. రాత్రి 7 నుంచి 8 గంటలకు విజయవాడలో రోడ్ షో నిర్వహిస్తారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి.. బెంజి సర్కిల్ వరకు ప్రధాని మోదీ రోడ్ షోలో పాల్గొంటారు.

**తెలంగాణకు అమిత్ షా, రాజ్‌నాథ్**

మే 8వ తేదీ రాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు రానున్నారు. మే 9న ఉదయం 9 గంటలకు భువనగిరి నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారు. ఇక కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సైతం తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన హైదరాబాద్‌కు చేరకుని, ఉదయం 9 గంటలకు వరంగల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు రాజ్ నాథ్ సింగ్. అనంతరం ఉదయం 11 గంటలకు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని బాన్సువాడలో జరిగే బహిరంగ సభలోనూ రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారు.

# హోరెత్తుతున్న ప్రచారం

-మొదటి పేజి తరువాయి

మల్లికార్జున ఖర్గే తదితరులు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తారని ఆయా పార్టీల నేతలు తెలిపారు. మరో వైపు రాష్ట్రంలో కీలకమైన బిఆర్ఎస్ తరపున ఆ పార్టీ అధినేత కెసిఆర్ కూడా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి అందుకు తగినట్టుగా తెలంగాణలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని భావిస్తోంది. బిజెపి తరపున ఆ పార్టీ జాతీయ నేతలు నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, ఇతర అగ్రనేతలు పలుమార్లు రాష్ట్రానికి వచ్చారు. పోలింగ్‌కు ముందు ఓటర్లను ఆకట్టుకునేందుకు మరోమారు ముందుకు వస్తున్నారు.ప్రధాని మోడీ ఈనెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించి బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. నేడు అమిత్‌షా, ఆరో తేదీన జేపీ నడ్డాలు రాష్ట్రానికి వస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరిల్లో అమిత్ షా, పెద్దపల్లి, భువనగిరి, నల్లగొండలో నడ్డా ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు.కాంగ్రెస్ నుంచి అతిరథ మహారథులు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ ప్రచార బరిలోకి దిగుతున్నారు. నిజానికి ఈ ఎన్నికల్లో తెలంగాణలో ప్రియాంకగాంధీ కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని, వీలైనన్ని ఎక్కువసార్లు ఆమెను ప్రచారానికి తీసుకురావాలని టిపిసిసి భావించింది. కానీ, ఇతర రాష్ట్రాల ప్రచార షెడ్యూల్ కారణంగా అది సాధ్యం కాలేదు. 10వ తేదీ వరకు రాహుల్‌గాంధీ, ప్రియాంకలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా సభలు, రోడ్ షోలలో పాల్గొంటారు. నాంధేడ్ నుంచి నేరుగా నిర్మల్‌లో జరుగనున్న ఎన్నికల ప్రచార సభకు రాహుల్‌గాంధీ హాజరుకానున్నారు. అక్కడ అదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఆ తరువాత అక్కడి నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని అలంపూర్, ఎర్రవల్లి కూడలి వద్ద జరురగనున్న ఎన్నికల ప్రచార సభకు సాయంత్రం 5 గంటలకు రాహుల్‌గాంధీ హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 9వ తేదీన ఉదయం కరీంనగర్, సాయంత్రం 5 గంటలకు సరూర్ నగర్‌లోనూ రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు.గాంధీ రాష్ట్ర పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో తెలంగాణకు రావాల్సిన ప్రియాంక గాంధీ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. ఈ నెల 10వ తేదీన ఎల్లారెడ్డి, తాండూర్, షాద్‌నగర్‌లలో ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. వీరితోపాటు ఏఐసిఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఎన్నికల ప్రచారానికి హాజరవుతారని టిపిసిసి వర్గాలు తెలిపాయి.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సైతం ఎన్నికల ప్రచారంలో ముందుకెళుతున్నారు. గతంలో రూపొందించిన షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈ నెల 10వ తేదీ వరకు కెసిఆర్ బస్సుయాత్ర ఉంటుందని బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఈనెల 10వ తేదీన సిరిసిల్లలో రోడ్ షో, సిద్ధిపేటలో బహిరంగ సభతో ఆయన లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ప్రచారానికి వడదెబ్బ**

తెలంగాణలో బడా నాయకుల సభలకు ప్రజలను తీసుకు రావడం ఇప్పుడు చాలా పార్టీలకు కష్టమైపోయింది. దాంతో అనేక సభలను, రోడ్ షోలను తగ్గించేసుకుంటున్నారు. లోక్ సభ ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఎండలు ఇటు తెలంగాణలోనూ,అటు ఆంధ్రలోనూ రాజకీయ పార్టీల ప్రచారానికి పెద్ద అడ&ధంకిగా తయారయ్యాయి. ఆంధ్రలోనైతే అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్ కూడా దాటుతోంది. వడ దెబ్బకి ఇరు రాష్ట్రాలలో అనేక మంది చనిపోయారు కూడా. వచ్చే వారం అయితే ఎండలు మరింత తీవ్రం కానున్నాయి.మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ప్రజలు బయట తిరగొద్దని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 10 తర్వాత నుంచి సాయంత్రం 5.00 వరకు ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు. నంద్యాల జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రత 47.7 డిగ్రీల సెల్సియస్ దాటింది. ప్రకాశం, కడప జిల్లాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి.తెలంగాణలో కూడా గరిష్ఠంగా 42 డిగ్రీల సెల్సియస్ ఎండలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 3 నుంచి 4 పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. ఆయన తన ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఆయన హెలికాప్టర్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు సమయానికి చేరకుంటున్నారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అయితే చాలా వరకు సాయంత్రం దాటాకే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆయన బస్సు యాత్ర ద్వారా రోజుకు ఒకటి లేక రెండు పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. బిజెపి చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అయితే ఇటీవల తాండూర్ సెగ్మెంట్ లో ప్రచారం చేస్తూ డీహైడ్రేషన్ కు గురయ్యాడు. ఇప్పుడాయన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను త్రాగు నీటితో కలుపుకుని ప్రచారం చేస్తున్నాడు. అసదుద్దీన్, అక్బరుద్దీన్, మాధవీలత అయితే పొద్దున, సాయంత్రం అన్న తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అయితే రోజుకు రెండు మూడు జిల్లాల్లో బస్సు యాత్ర కొనసాగిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయన రోడ్ షోకు జనం కూడా బాగానే వస్తున్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అయితే హెలికాప్టర్ లో తిరుగుతూ రోజుకు రెండు మూడు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

# సర్వశక్తులు ఒడ్డుతున్న టీడీపీ

**గుంటూరు :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లే కనపడుతున్నాడు. ఆయన ప్రతి అడుగులోనూ టెన్షన్ కనిపిస్తుంది. నిర్ణయాల్లో కావచ్చు.. ప్రసంగాల్లో కావచ్చు.. కొంత తేడా కనపడుతుంది. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చంద్రబాబు ప్రసంగాల్లో కొంత మాటలు కూడా స్లిప్ అవుతున్నారు. ఎప్పుడు ఏం మాట్లాడతారో తెలియని పరిస్థితి. గత ఎన్నికల్లో లక్ష కోట్ల రూపాయలు అవినీతి చేశాడని జగన్ పై పదే పదే ఆరోపణలు చేసినప్పటికీ జనం నమ్మలేదు. ఈసారి చంద్రబాబు తాను చేసే ఆరోపణలను జనం నమ్ముతారా? లేదా? అన్న భయంలో మాత్రం ఆయన ఉన్నట్లే స్పష్టంగా కనిపిస్తుంది. తాను జైలులోకి వెళ్లి వచ్చిన తర్వాత కూడా సింపతీ పెద్దగా కనపడక పోవడంపై కూడా టీడీపీ అధినేత కొంత కలత చెందుతున్నారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.. గత నలభై ఐదేళ్లలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయంగా వత్తిడిని అయితే ఎదుర్కొంటున్నారు. ఆయన ప్రజాగళంలో చేస్తున్న ప్రసంగాలే ఇందుకు అద్దం పడుతున్నాయి. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తానని చెప్పేదానికంటే ఎక్కువగా జగన్ ప్రభుత్వంపై విమర్శలకు ఆయన తీవ్ర స్థాయిలో దిగుతున్నారు. సాధారణంగా సూపర్ సిక్స్ తో పాటు మ్యానిఫేస్టోను కూడా విడుదల చేసిన తర్వాత వాటి గురించి ఎక్కువ చెప్పాల్సి ఉండగా, వాటిని పెద్దగా ప్రస్తావించకుండా జగన్ మరోసారి అధికారంలోకి వస్తే మీ ఆస్తులు కాజేస్తారంటూ ప్రజలను భయపెట్టే పనిలో ఉన్నారు. ఎవరైనా భయపడే వారే ఎదుటి వారిని భయపెడతారన్న మానసిక నిపుణులు చెబుతున్న మాటలకు అనుగుణంగానే ఆయన రాజకీయ ప్రసంగాలు సాగుతున్నాయని చెప్పాలి. అందుకే ఆయన వత్తిడిలో ఉన్నారని చూసే వారికి ఎవరికైనా అర్థమవుతుంది. ఇక చంద్రబాబు నాయుడు గతంలో మాదిరి కాకుండా అంతా తానే అయి ప్రజాగళం పేరిట విస్తృతంగా పర్యటిస్తున్నారు. చివరకు తన కుమారుడు లోకేష్ ను కూడా మంగళగిరిలోనే ఎక్కువ సేపు ఉండేలా కట్టడి చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో ఎంచుకున్న ప్రాంతాల్లోనే ఉమ్మడి సభలను ఏర్పాటు చేస్తున్నారు. అదీ తనపైన, తనకుటుంబంపైన తీవ్ర స్థాయి విమర్శలు చేసే వైసీపీ నేతల నియోజకవర్గాలకే పవన్ ను వెంట తీసుకెళుతున్నారు. ఇక మోదీ, అమిత్ షా సభలకు కూడా ఆయన హాజరవుతూ తన బలం.. బలగం ఇదీ అని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు అనేది ఎంత అవసరమో ఆయన పార్టీ నేతలకు తెలియజేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఏ మాత్రం తేడా జరిగినా పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని ఆయనకు తెలియని విషయం కాదు. అందుకే ప్రతి అడుగూ ఆచి తూచి వేస్తున్నారు ముఖ్యంగా మ్యానిఫేస్టోలో అలివి కాని హామీలు ఇవ్వడం కూడా ఆ వత్తిడి కారణమని చెప్పక తప్పదు. బడ్జెట్ సరిపోతుందా? లేదా? అన్నది ఆలోచించకుండా యాభై ఏళు వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పింఛను ఇస్తామని చేసిన ప్రకటన కూడా ఇందులో భాగమేనని చెప్పక తప్పదు. అలాగే ఇంట్లో ఎంత మంది ఉన్నా తల్లికి వందనం ఇస్తామని, పింఛను మొత్తాన్ని నాలుగువేల రూపాయలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం కావచ్చు.. రైతులకు ఇరవై వేల రూపాయల పెట్టుబడి సాయం అవ్వొచ్చు... దీంతో పాటు కులాల వారీగా కార్పొరేషన్లకు కేటాయించే నిధులు కూడా వేల కోట్లు కేటాయిస్తామని చెబుతూ ఆయన ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆయన ఇన్ని రకాల హామీలు, వాగ్దానాలు ఇస్తున్నారంటే ఎంత వత్తిడిలో ఉన్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి చివరకు గెలుపు ఎవరికి దక్కుతుందో తెలియదు కానీ చంద్రబాబు మాత్రం అంత హ్యాపీగా లేరన్నది వాస్తవం.

## అరెస్ట్ పేరుతో కేసీఆర్ సరికొత్త డ్రామా

-మొదటి పేజి తరువాయి



పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణేనికి బొమ్మ బొరుసు లాంటివని ఎద్దేవా చేశారు. ఆస్తులు, అక్రమ సంపాదనపై చర్చకు తాను సిద్ధమని... మీరు సిద్ధమేనా? అని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిందన్నారు. ఇప్పటి వరకు చేసిన అవినీతి, అక్రమాలు ఇక చాలని... కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. అక్రమ సంపాదనతో కాంగ్రెస్ గెలిచే ప్రయత్నం చేస్తోందన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై ఈసీ ఆంక్షలు!

-మొదటి పేజి తరువాయి

కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు భరోసా విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. రైతు భరోసా చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది. రైతు భరోసా నిధుల విడుదలపై ఆంక్షలు విధించింది. ఇదిలా ఉండగా.. ఐదుఎకరాలు పైబడిన వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేస్తున్నట్లు పేర్కొంది. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే నిధులు విడుదలవగా.. తాజాగా ఐదెకరాలుపైబడిన వారికి చెల్లింపులు ప్రారంభించింది. ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మే 9వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా నిధులు విడుదల చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

## నేను సహచరుడిని..

టీడీపీ అధినేత చంద్రబాబు గురువు కాదు... తాను శిష్యుడిని కాదని... సహచరుడినని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీవీ 'క్వశ్చన్ అవర్' కార్యక్రమంలో ఓ జర్నలిస్ట్ గురుశిష్యులు అంటూ ఓ ప్రశ్న సంధించారు. 'శిష్యుడి కోసం చంద్రబాబు గారు తెలంగాణలో పోటీ పెట్టకుండా టీడీపీని విరమింప చేశారు... ఇప్పుడు గురువుగారు అక్కడ పోటీ చేస్తున్నారు. శిష్యుడి సహకారం ఏమైనా ఉంటుందా?' అని జర్నలిస్ట్ ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ... 'ఎవడయ్యా బుర్రలేనోడు మాట్లాడేది. శిష్యుడు ఎవరు..? గురువు ఎవరు..? నేను సహచరుడిని అని చెప్పిన. ఎవడన్న బుద్దిలేని గాడిద కొడుకు గురువు, శిష్యుడు అని మాట్లాడితే.. ముడ్డి మీద పెట్టి తంతా.. చంద్రబాబు నాయుడు గారు పార్టీ అధ్యక్షుడు. నేను ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్‌గా గెలిచి ఆ పార్టీలోకి పోయాను. నేను సహచరుడిని' అని సమాధానం చెప్పారు.

## ఐదు రోజులు వానలే..వానలు

**హైదరాబాద్ :** ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదవుతున్నాయి. ఎండవేడిమి, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇంట్లో నుంచి కాలు బయటపెట్టాలంటేనే జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఓ వైపు ఎండలతో అల్లాడిపోతుంటే మరో వైపు వడగాల్పులు బెంబేలెత్తిస్తున్నాయి. వడగాల్పుల తీవ్రతకు జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈక్రమంలో మండుటెండల్లో వాతావరణ శాఖ ప్రజలకు చల్లని కబురును అందించింది. తెలంగాణ రాష్ట్రంలో 5 రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఎండలతో సతమతవుతున్న ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాగల ఐదురోజులు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నేడు (ఆదివారం) కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశాలున్నాయని ప్రకటించింది. సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం వరకు పలు చోట్ల భారీ, మరికొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల రాకతో ప్రజలకు మండే ఎండల నుంచి రిలీఫ్ కలుగనున్నది.

## అధికారం పోయింది... కూతురు జైలుకెళ్లింది...
## కేసీఆర్‌ను చూస్తే జాలేస్తోంది: రేవంత్ రెడ్డి

**కూతురు బెయిల్ కోసం బీజేపీని 5 సీట్లలో గెలిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ**

**తెలంగాణలో తాము జవాబుదారీతనం తెచ్చామన్న రేవంత్ రెడ్డి**

**కరవు అనే పాపం కేసీఆర్ నుంచి వారసత్వంగా వచ్చిందని వ్యాఖ్య**

**దుబారా తగ్గించుకుంటే మిగులు నిధులు ఉంటాయన్న రేవంత్ రెడ్డి**

**ఆర్ ట్యాక్స్ అని కేటీఆర్ ప్రారంభిస్తే ఆ తర్వాత బీజేపీ ఎత్తుకుందన్న సీఎం**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆయన పక్కా చవకబారు రాజకీయ నాయకుడన్నారు. కేసీఆర్‌కు అధికారం పోయిందని... కూతురు జైలుకెళ్లిందని... ఆయనను చూస్తే జాలేస్తోందన్నారు. కూతురు బెయిల్ కోసం బీజేపీని 5 సీట్లలో గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్టీవీ 'క్వశ్చన్ అవర్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అసెంబ్లీలో చర్చకు రమ్మంటే ఆయన పారిపోయారని ఎద్దేవా చేశారు కేసీఆర్ మాటలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తాము తెలంగాణలో జవాబుదారీతనం తెచ్చామని, ప్రజాపాలనలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ మాటలకు విలువ లేదన్నారు. ఆయన పక్కా చవకబారు రాజకీయ నాయకుడని విమర్శించారు. ప్రతిపక్షనేతగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తున్నామని... అందుకే ఆసుపత్రికి వెళ్లి మరీ పరామర్శించానని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తెల్లారి నుంచే దిగిపో అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ భాష సరిగ్గా లేదన్నారు. ఆయన మానసిక పరిస్థితి బాగాలేదన్నారు. కరవు అనే పాపం కేసీఆర్ నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. కేసీఆర్ పాపాల వల్లే వర్షాలు కురవలేదన్నారు.

**దుబారా తగ్గించుకుంటే మిగులు నిధులు ఉంటాయి**

తాము ఈ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని అమలు చేశామన్నారు. వంద రోజుల పాలన తర్వాత లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చిందని తెలిపారు. తాము 3 నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. కులగణనకు ఆదేశాలు ఇచ్చామని... డ్రగ్స్ మాఫియాను ఉక్కుపాదంతో అరికట్టామన్నారు. కేసీఆర్ వారసత్వంగా రూ.7 లక్షల కోట్ల అప్పులు మనపై పెట్టారని విమర్శించారు. మనం దుబారాను తగ్గించుకుంటే మిగులు నిధులు ఉంటాయన్నారు. ప్రాధాన్యతలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాము అదే చేశామన్నారు. అవినీతికి పాల్పడమని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఉద్యోగులకు ఎప్పుడూ ఒకటో తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. తాము ఈ 100 రోజుల్లో చేసిన ఒక్క మంచి పని కూడా కేసీఆర్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్లలో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. తాము పంద్రాగస్ట్ లోగా తప్పకుండా రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# కనికరం లేని కొడుకులు...

జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో వృత్తి పనులతో జీవిస్తున్న కుటుంబం కు చెందిన పరిగెల హన్మాండ్లు (70) గంగమ్మ (66) వృద్ధ దంపతులను ఇద్దరు కన్నకొడుకులు సోమవారం రాత్రి వేళ తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో అంగడి బజార్ లో ఏడుస్తూ కూర్చున్నారు వారిని

ఆ స్థితి లో చూసిన ఒకరు వారి విషయం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కు ఫోన్ ద్వారా తెలుపగా వెంటనే వారు ఉన్న స్థలం వద్దకు హరి ఆశోక్ కుమార్ వెంటనే వెళ్ళి వివరాలు అడుగగా తమ కోడళ్ల ప్రోద్బలంతో తమను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తు చెప్పారు వెంటనే వారికి తన ఇంట్లో ఆ రాత్రి ఆశ్రయమిచ్చి భోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు మంగళవారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆ కనికరంలేని కొడుకులకు కొడళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు వయోవృద్ధుల సంక్షేమ రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు నిరాదరిస్తే 6 నెలల వరకు జైలు శిక్ష జరిమానా అందరికీ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో విదిస్తారని వివరించారు ఈ కౌన్సెలింగ్ తో వారు స్పందించి తిరిగి తమ తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు మళ్లీ వారి పోషణ బాగోగులు ఇద్దరం చేసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం కోశాధికారి వి ప్రకాష్ ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి బొల్లం విజయ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి ఆశోక్ రావు బొబ్బటి కరుణ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ 26వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

## నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న

నారాయణఖేడ్ ,మే 07(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న శాసన సబ్యులు శ్రీ డాక్టర్ సంజీవ్ రెడ్డిలి మనూర్ మండలం లోని ఎల్గోయి , ఆత్మీయల్ , NG హెూక్రాన్ , తొర్నల్ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా గౌరవ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారు మరియ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాకేష్ కుమార్ షేట్కార్గారు ప్రచారం లో భాగంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గెలిచిన 4 నెలల్లో నే హామీ ఇచ్చిన 6 గ్యారంటీల్లో 5 గ్యారెంటీ లు అమలు చేసాం అని 6 వ గ్యారెంటీ అయిన రైతు రుణమాఫీ ఈ ఆగస్టు 15 నా చేస్తాం అని గౌరవ ముఖ్యమంత్రి మాట ఇచ్చారని తెలిపారు నన్ను ఎలా అయితే నమ్మకంతో గెలిపించారో అలాగే మన పార్లమెంట్ అభ్యర్థి శ్రీ సురేష్ కుమార్ షేట్కార్ గారిని గెలిపించి పార్లమెంట్ కి పంపుదామని అన్నారు ప్రచార కార్యక్రమంలో మండల మరియు గ్రామ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ

శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా పని చేసిందన్నారు బిఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయన్నారు దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయిందన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులు రావాలంటే ప్రతిపక్షంలో మనవాళ్లు ఉన్నప్పుడే నిధులు సక్రమంగా రావడమే కాకుండా అభివృద్ధి కూడా జరుగుతుందని కావున ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మూడో నెంబర్ "గుర్తుం"దా...!

- సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి.

ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి.

కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి...

ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి



ఖమ్మం మే 07 (వుదయం ప్రతినిధి)::అమ్మా.... అక్క.. బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

ఎనీ టైం... ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి...

ఎనీ టైం ... ఎనీ సెంటర్... సింగిల్ హ్యాండ్ రఘురాముడు... ఖమ్మం... ఖమ్మం... ఖమ్మం.... కమాన్ అంటూ సినీ హీరో వెంకీ మామ నగరంలో సందడి చేశారు. మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగిన రోడ్ షో లో ఖమ్మం ప్రజానీకం వెంకటేష్ ను చూసేందుకు ఉత్సాహకత చూపారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్ కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.

## హనుమత్ రావు పేట్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

నారాయణఖేడ్ ,మే 07(వుదయం ప్రతినిధి):నారాయణ్ ఖేడ్ నియోజక వర్గ పరిదీ లోని హనుమత్ రావు పేట్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేసెడ్కర్ అండ్ అసెంబ్లీ ఇన్చార్జి శ్రీమతి శశికళ యాదవ రెడ్డి గారు. ఈరోజు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామం హనుమంతరావుపేట్ లో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి గారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎలా అయితే ప్రతి మనిషికి అందుతున్నాయో మీరు గమనించాలని అన్నారు నన్ను ఎలా అయితే నమ్మకంతో గెలిపించారు అలాగే మన మన పార్లమెంట్ అభ్యర్థి శ్రీ సురేష్ కుమార్ సెట్ కర్ గారిని అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు ఇతర పార్టీలు మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తారని మీరు జాగ్రత్త ఉండాలని అన్నారు. హనుమంతరావుపేట గ్రామానికి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు చెప్పారు స్కూల్ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగులు వెంకటేశ్వర స్వామికి టవర్ లీల ట్యాంకులు బోరింగులు పద్మశాలి సంఘం ముదిరాజ్ సంఘం సీసీ రోడ్లు. సబ్ స్టేషన్ హాస్పిటల్ ఇవన్నీ కూడా కిష్టారెడ్డి. సురేష్ కుమార్ సెట్ కర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ఇప్పుడు కూడా తన ఆయంలో. అభివృద్ధి పనుల్లో తన వంతు. కృషి చేస్తానన్నారు. సురేష్ కుమార్ సెట్ కర్ గారికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు ఇతర పార్టీలు మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తారని మీరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు నాయకులు కార్యకర్తలు ప్రతి గడప గడపకు వెళ్లి రాహుల్ గాంధీ గారి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు గురించి వివరంగా చెప్పాలని అన్నారు ప్రతి ఒక్కరూ కష్టపడితే విజయం మనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి శ్రీమతి శశికళ యాదవ రెడ్డి గారు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. రాకేష్ సెట్కర్ పండల్ రెడ్డి తహేర్ పటే



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఉమాదేవి షెట్కార్, అనుపమ సంజీవ్ రెడ్డి, సంగీత షెట్కార్, గుండు స్వప్న మోహన్,కల్హేర్ మండల అధ్యక్షుడు బి పోచయ్య, యువనాయకుడు రాఘవేంద్ర, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిన్నలు పెద్దలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పాతకాలను గురించి ఇంటింటి తెలియ చేస్తు ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది జై కాంగ్రెస్

## వారి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన...

### అదనపు కలెక్టర్ పి రాంబాబు



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు మంగళవారం జగిత్యాల జిల్లా లోని జగిత్యాల రూరల్ మేడిపల్లి కోరుట్ల మండలం లోని చల్ గల్ కట్లకుంట మోహన్ రావు పేట లో వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వాతావరణ మార్పు దృశ్య రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ ఏపీఎం ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు

## పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా...

### పుప్పాల నాగరాజు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పుప్పాల నాగరాజు పార్టీ ప్రాథమిక ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు 2014 నుండి బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా తన సేవలను పార్టీకి అందించాను కానీ తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం కృషి చేశానని పార్టీ ఫలోపేతానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు కానీ తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వకపోవడం వలన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు

# పార్లమెంట్ ఎన్నికలు.. పెన్షనర్ల మనోగతం...

**జిల్లాలో 36వేలకు పైగా పెన్షనర్ల కుటుంభాలు...**

జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదవీ విరమణ చెందిన పెన్షనర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు గెలుపే లక్ష్యంగా ఆ పెన్షనర్ల ప్రతినిధులను వారి సంఘాల సబ్యులను ఆయా నియోజకవర్గాల్లో కలుస్తుండడం.. వారి సంఘాల కార్యాలయాల్లో కలిసి మద్దతు ఇవ్వాలని కోరుతుండడంతో తమ సమస్యలు వారు ఏకరువు పెడుతున్నారు తమ సమస్యలపై ప్రశ్నలు గుప్పిస్తున్నారు జగిత్యాల కోరుట్ల ధర్మపురి నియోజకవర్గాల్లో రిటైర్డ్ ఉద్యోగులు అయిన పెన్షనర్ల ఓట్లు పార్టీల గెలుపుకు అవసరమే సుమారు 36 వేలకు పైగా పెన్షనర్స్ కుటుంబాలు ఉన్నాయి ప్రతి ఎన్నికల్లో పెన్షనర్ల ఓట్లు సాధించడానికి ఆయా పార్టీలు ప్రయత్నాలు చేస్తుంటాయి ఈ నేపథ్యంలో పెన్షనర్లను పలకరిస్తే ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టు కోవాలని కోరుతున్నారు రాష్ట్రంలో పీఆర్సీ బకాయిల తో పాటు ఉద్యోగులు ఉపాధ్యాయులకు పెన్షనర్ల కు చెల్లింపులు జరపాల్సిన మెడికల్ రియంబర్స్ మెంట్ బకాయి డిఏ ల ఉద్యోగు విరమణ ఆర్థిక ప్రయోజనాల మాటేమిటి?అంటూ ఆయా పార్టీల నేతలను ప్రశ్నిస్తున్నారు అయితే ఇంకా పరిష్కరించాల్సిన సమస్యల్లో ముఖ్యమైనది సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం ప్రత్యేకంగా పెన్షనర్స్ కోసం పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలన్నారు గత ప్రభుత్వంలో ఉద్యోగులు వేతనాలు పెన్షనర్లకు పెన్షన్లు 15 రోజుల వరకూ సైతం రాక ఆర్థిక ఇబ్బందులు పడ్డామని కొత్త ప్రభుత్వం ప్రతి నెలా ఫస్ట్ తేదీనే ఉద్యోగులకి వేతనాలు పెన్షన్ దారులకి పెన్షన్ డబ్బులు అందించడం పట్ల ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు పెండింగ్ డిఏ ల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు మంజూరు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందించాలని జిల్లాలో వెల్ నెస్ సెంటర్ ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు దేవాదాయ మార్కెట్ గ్రంధాలయ అటానమస్ బాడీ పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ సౌకర్యాలు కల్పించడం వంటి సమస్యలు పెన్షనర్స్ ను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపునకు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలనే సమస్యలు పెండింగులోనే ఉన్నాయని చెబుతూ ఎన్నికలయ్యాక సమస్యలపై సానుకూలంగా స్పందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినందున రాష్ట్రంలో ప్రస్తుతమున్న అధికార పార్టీ కాంగ్రెస్ కే తమ సంఘీభావమని అంటున్నారు పెన్షనర్లు తమ అభిప్రాయాలు ఇలా వివరించారు











**ప్రశ్నించే గొంతుక జీవన్ రెడ్డి కే మా సంఘీభావం...**

హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జగిత్యాల జిల్లా

ప్రశ్నిస్తూ అహర్నిశలు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేసే కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి కే నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మా సంఘీభావం కేంద్రంలో ఉద్యోగుల పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వం రావాలన్నారు తెలంగాణ ఉద్యమంలో స్వరాష్టం కోసం జరిగిన ఉద్యమంలో పెన్షనర్లము కీలక పాత్ర పోషించాం కొత్తగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు వేతనాలు పెన్షనర్ల కు పెన్షన్లు మొదటి తేదీనే అందించడంతోనే ఉద్యోగుల పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుంది కేంద్ర ప్రభుత్వం పెట్టిన కొత్త పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలి పెన్షనర్ల కు ప్రతి నెలా ప్రభుత్వం చెల్లించే గౌరవ భృతియే పెన్షన్ అంటూ తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత 10 ఏళ్ళు గా ఆదాయ పన్ను రద్దు కోసం ఉద్యమిస్తున్నా జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినా కేంద్రం పట్టించుకోకుండా ఉండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశామన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ కి మద్దతు ఇస్తే మా పెన్షనర్ల డిమాండ్లను ఆమోదించడానికి సిద్ధంగా ఉంటామనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వసనీయత కనపరుస్తున్నారన్నారు నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించే గొంతుక గా అసెంబ్లీలో గళమెత్తిన సమస్యలను గుర్తు చేశారు ఇతర జాతీయ పార్టీలు వారి రాష్ట్ర జాతీయ నేతలు అలాంటి విశ్వాసం కలిగించడానికి ప్రయత్నం చేయక పోవడంతో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికే మా సంఘీభావంఆదాయపు పన్ను మినహాయించాలి...

పబ్బా శివానందం అధ్యక్షులు కొరుట్ల డివిజన్ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే జీవన భృతి పెన్షన్ దానిపై ఆదాయపు పన్ను కేంద్రం వసూలు చేయడం సరికాదు రద్దు కోసం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాలో అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో పదేళ్లుగా ఉద్యమిస్తున్నా స్పందన లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రండి పెన్షనర్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తామన్నారు కనుక మా రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన నిర్ణయం మేరకు నిజామాబాద్ ఎంపి గా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికే మా సంఘీభావం వచ్చే కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాం

**పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి...**

బొల్లం విజయ్ జిల్లా కార్యదర్శి టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా

టీ ఉద్యోగుల జేఏసి అనుబంధంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన మా అసోసియేషన్ అహర్నిశలు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య జగిత్యాల జిల్లాలో జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం పాత పెన్షన్ అమలు కోసం దేశంలో ఉన్న 84 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలంగాణ లో 2.30 లక్షల మంది పదేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నాయన్నారు ఈ స్కీం కింద పదవీ విరమణ చేస్తున్న వారి కుటుంబాలకు కేంద్రంలో వచ్చే ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని మా టిపిసిఏ తరపున మా జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు ధర్నాలు చేశాంవ్యవసాయ మార్కెట్ పెన్షనర్లకు ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు అందించాలి...గౌరిశెట్టి విశ్వనాథం మార్కెట్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు

మా వ్యవసాయ మార్కెట్ పెన్షనర్లకు పెన్షన్లు ఉద్యోగులకు వేతనాలు మొదటి తేదీనే అందజేయాలని కోరుతున్నాం పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులకు రెండో వీ ఆర్సీ ప్రయోజనాలను వర్తింప జేయాలి వచ్చే గ్రాట్యుటీ పెంపు కమ్యూటేషన్ 2024 మార్చి నుంచి పెన్షనర్లుగా మారుతున్న ఉద్యోగులకు వర్తింపజేయాలి పెన్షనర్స్ ప్రయోజనాలు చెల్లింపు విషయంలో కొందరు ఊహాగానాలతో చేస్తున్న విమర్శలను మా టిపిసిఏ తరపున ఖండిస్తున్నామన్నారు మా టిపిసిఏ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మేము చేసుకున్న నిర్ణయం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపి గా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి కే మా సంఘీభావం

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం...

**30 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ**

కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దువ్వాడ కృష్ణారావుల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ 30వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏంబేరి సత్యనారాయణ ఈనెల 13న జరిగే నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించిన ఏంబేరి సత్యనారాయణ ఈ ప్రచారంలో ఎంభేరి సత్యనారాయణ తో పాటు వార్డు ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గ్రామ శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం అయోధ్య గ్రామ భారత రాష్ట్ర సమితి పార్టీ నూతన కార్యవర్గాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మంగళవారం ప్రకటించారు నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా బండారి సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులుగా రాజ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా రవీందర్ కార్యదర్శిగా చొప్పదండి తిరుపతి బీసీ సెల్ పాలిక శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా రాజేష్ తిరుపతి లను నియమించారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు